[illegible] సంపుటి : 64 సంచిక :7 వెల : రు. 2.00 లు

Regd. No. H.N.L. 18

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

ప్రభుత్వ కాఠిన్యంతో నక్సల్స్‌లో భయం

నక్సలైట్ల విషయంలో ఆదే పనిగా తెల్సు కోవటానికి పోలీసులకు స్వేచ్ఛ కల్పించి, రాష్ట్ర ప్రజానీకాన్ని ఊహించని ధరితులను చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం. వ్యాస్ హత్యతో ఆగ్రహావేశులైన పోలీసులు, బాలరాజ్ కిడ్నాప్ సంఘటనను తమ అనుకూలంగా మల్చుకోవటానికి గట్టి పట్టు పట్టారు. ముఖ్యమంత్రి కూడా వారినే సమర్థించారు. నక్సల్స్ పొరపాటున ఐఎఎస్ అధికారి శ్రీనివాసులును వదిలేయడంతో ఐఎఎస్ ఆఫీసర్లు పైగ్గా వుండి పోయారు. బాలరాజు గిరిజనుడు కావడం అతన్ని చంపి గిరిజన తండాలలో వ్యతిరేకతను కొని తెచ్చుకోవెందుకు తీవ్రవాదులు సిద్ధంగా లేరు. తప్పిన ఐదుగురూ చిరుద్యోగులు. వారి జోలికి పోతే సామాన్య ప్రజానీకంలో సానుభూతి పోతుంది. ఈ బలహీనత కనిపెట్టి ప్రభుత్వం అంత కాఠిన్యం ప్రదర్శించింది. ద్రోణంరాజా ఆగం లేకుండా వుంటే వుంటే క్రాంతి రణదేవ్ విడుదలకు ప్రభుత్వం

రాజధాని లేఖ

ససేమిరా అంగీకరించి వుండదు. పోలీసులు ప్రత్యక్షంగా నక్సల్స్ స్థావరాల పై దాడి చేసి, బందీల విడుదలకు ప్రయత్నించి వుండే వారు. అసమ్మతి రాజకీయంతో ఈ సున్నితమైన సమస్య జటిలం కావడంతో ప్రభుత్వం అటు రణదేవ్‌ను విడిపించ కుండా, ఇటు నక్సల్స్ కోరికలు తీర్చకుండా ఆటలాడుతున్నది. బెయిల్ పై రణదేవ్‌ను వదలి పెద్దా సనతనమూ కాల యాపనకు ఒక సాకు మాత్రమే.


ప్రభుత్వం ఇంత బిర్రబిగిసి ప్రవర్తిస్తుందని నక్సలైట్లు వూహించ లేదు. అన్ని దిక్కుల నుంచి తమను కమ్ముక వస్తున్న పోలీసు బలగాలు వారిలో వణుకు పుట్టించాయి. ఇప్పటికి మేక పోతు గాంభీర్యం వదలక పోయినా, బెట్టు తగ్గకుండా ఈ పరిస్థితి నుంచి బయట పడటానికి వారు ప్రయత్నిస్తున్నారు. బేషరతుగా బందీలను వదలి పెడితే ప్రజల్లో చులకనై పోతారు; వారికి హాని తలపెడితే విరుచక పడి ప్రాణం

కొరవ 7 పేజీలో

మర్రి పేరు చెప్తే మండి పడుతున్న కోట్ల

పిసిసి పని తీరు, అధ్యక్షుడు మర్రి తులసీదాస్ వ్యవహార శైలి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి తీవ్ర అసంతృప్తితో వున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాల్సి వుండగా తులసీదాస్ సారథ్యంలో పార్టీ కార్యక్రమాలు నీరుగారి పోతున్నాయి. మర్రి కాంగ్రెస్ పార్టీకి నూటికి నూటొంతులు విధేయుడే. అయితే సమర్థుడు కాకపోవడం వల్ల పార్టీకి చిక్కొచ్చి పడింది. దీనికి తోడు అడపాదడపా మర్రి చేస్తున్న ప్రకటనలు పార్టీని భ్రష్టు పట్టించడంతో పాటు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో సంఘ వ్యతిరేక శక్తులున్నాయని, భూమి కబ్జాదారులు, అవినీతి పరులతో పార్టీ గబ్బుకొడుతోందని మర్రి ఇటీవలనే ప్రకటించి కాంగ్రెస్‌ను దాదు దెబ్బతీశారు. పైగా ఎవరెవరు వ్యతిరేక శక్తులో, భూమి కబ్జాదారులో తాను చెప్పగలనని కూడా ఆయన నిర్భయంగా చెప్పారు. ఈ ఆరోపణలు పార్టీలోని తన ప్రత్యర్థుల్ని దృష్టిలో పెట్టుకొని చేసినప్పటికీ పార్టీ ఇమేజ్‌ను బాగా దెబ్బతీశాయి. రాష్ట్ర పార్టీనేతగా బాధ్యతతో ఆచి తూచి మాట్లాడాల్సిన వ్యక్తి ఈ విధంగా వెర్రిమొర్రి ప్రకటనలు చేయడం పట్ల పార్టీ శ్రేయోభిలాషులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తాను గతంలో లాగే మర్రి అధికారం తెలుగుదేశానికి అప్పగించి పోతాడనే ప్రచారాన్ని, వచ్చే ఎన్నికల్లో విజయం ద్వారా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి పట్టుదలతో వున్న సమయంలో మర్రి

కొరవ 7 పేజీలో



WE KNOW THE ART OF GROWING PRAWNS AND HARVESTING DOLLORS



WE MADE AN INDIAN RECORD OF PRODUCING 6844 KGS. OF PRAWNS BY USING INDIGENEOUSLY MADE "STANDARD FEED" AND WITH OUR OWN IN HOUSE TECHNOLOGY

THAT MEANS

SOWING RUPEES AND HARVESTING DOLLORS

SOMETHING EXTRAORDINARY, WHICH OTHERS CANNOT DO.

WITH SHARAT .. PROSPERITY ASSURED!

SHARAT SEA FOODS LTD.

MADRAS

NON RONG GROUP OF COMPANIES,

TAIWAN

FARM: VENKANNAPALEM

THOTAPALLIGUDUR MANDAL,

NELLORE DISTRICT.

జమీన్‌రైతు

ప్రధానిదే పై చేయి!

రాజకీయాలలో ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు అలనాటి చాణక్యునికి ఏ మాత్రం తీసి పోరని మరొక సారి రుజువైంది. పార్టీలో అంతర్గతంగా తలెత్తిన అసమ్మతిని తాత్కాలికంగానైనా అణచి వేయడంలో ఆయన కృతకృత్యులైనారు.

అయోధ్య పరిణామాల తర్వాత అర్జున్ సింగ్ నేతృత్వంలో ప్రధాని పై తిరుగుబాటుకు ప్రయత్నాలు ప్రారంభమైనాయి. రెండు నెలల పాటు లోలోపల మండుతుండిన నిప్పు, మంత్రి వర్గ విస్తరణతో భగ్గుమన్నది. కెప్టెన్ సింగ్ వంటి వారు పబ్లిక్‌గా ప్రధాని పై విమర్శనాస్త్రాలు సంధించారు. బిజెపి పై కఠిన వైఖరి అవలంబించాలని అర్జున్ సింగ్ అగం చేస్తె, ఒక వ్యక్తికి ఒకే పదవి అన్న విధానం ప్రకారం పి.వి. నరసింహారావు పార్టీ అధ్యక్షత నుంచి తప్పుకోవాలని ఆయన అనుచరులు గోల ప్రారంభించారు. ప్రధాని పై వత్తిడి తేవడానికి అయోధ్య పై శ్వేత పత్రం తయారీ కమిటీని సద్వినియోగానికి అర్జున్ సింగ్ రాజీనామా చేశారు. ఎఐసిసి సమావేశం బడ్జెట్ లోపల ప్రవేశ పెట్టాలని ఆందోళన ప్రారంభించారు. ఇంత అగం జరుగుతున్నా పివిలో ఉలుకు పలుకు లేదు. లోలోపల ఏమి చాణక్యం చేశారని, ముఖ్యమంత్రులు అందరిని తన వైపుకు త్రిప్పుకొని అసమ్మతి వర్గాన్ని నావుదెబ్బ తీశారు. వర్కింగ్ కమిటీలోనూ ఆయనదే మెజారిటీ. రెండు పదవులూ ఒకరే నిర్వహించడంలో తప్పులేదని తీర్మానం చేయించి ప్రత్యర్థుల నోళ్లు మూతవేశారు.

క్లిష్ట పరిస్థితులలోనూ సంయమనం కోల్పోకుండా, తను అనుకున్నది సాధించడం, విరోధులన్నవారిని తన దారికి తెచ్చుకోవడం పివికి వెన్నతో పెట్టిన విద్య. ఆ చాణక్యం ముందు అర్జున్ సింగాది నాయకుల ఎత్తులు, జిత్తులు పారడం లేదు.

అయితే దేశం సమస్యల సుడిగుండంలో కొట్టు మిట్టాడుతున్నప్పుడు అసమ్మతి పేరుతో ప్రభుత్వాన్ని అస్థిరత్వం పాలు చేయడం ఎంతవరకు సమంజసమో నాయకులు ఆలోచించాలి. ఇప్పుడు కేంద్రంలో ప్రభుత్వం బలహీనమైతే దేశంలో అరాచకం పెచ్చరిల్లి పోతుంది; ఆర్థికంగా దివాలా తీస్తుంది! ఈ సమయంలో ప్రతి రాజకీయ పార్టీ ఆలోచించ వలసింది ఎవరు అధికారంలో వున్నారు, తమకెప్పుడూ ఛాన్సు దొరుకుతుంది అన్నది కాదు. ప్రభుత్వ నిర్వహణలో తమ వంతు సహకారం ఏ రీతిలో అందిస్తే మత మారణహోమం వంటి దురదృష్టకర సంఘటనలు సత్వరం నివారణ అవుతాయో పరిశీలించాలి. అధికార వాంఛ వుండడంలో తప్పులేదు కాని, అది దాహంగా మారి, సమయా సమయాలు విస్మరించి ప్రాకులాడితే నష్టపోయేది తామొక్కరే కాదు, దేశం కూడా నన్న విషయం విస్మరింప కూడదు.

పృథ్వీ విజయం

అంతరిక్షంలోని లక్ష్యాలను ఛేదించే పృథ్వీ క్షిపణి ప్రయోగం విజయ వంతం కావడం ఆనంద దాయకం. పృథ్వీకి సంబంధించి అది పదవ ప్రయోగం. 1988 నుంచి దీని పై ప్రయోగాలు జరుగుతున్నాయి. ఉపగ్రహ ప్రయోగంలో వినియోగించే ఎస్ఎల్‌వి రాకెట్ నమూనా ఆధారంగా నిర్మితమైన క్షిపణి ఇది. ఈ విజయంతో, మరొక మూడు నాలుగేళ్లలోనే 'పృథ్వీ'ని భారత సైన్యానికి అందిస్తామని శాస్త్రవేత్తలు ప్రకటించారు.

ప్రపంచంలో మిస్సైల్స్ తయారీ టెక్నాలజీ చాలా కొద్ది దేశాలకు మాత్రమే పరిమితమై వుంది. స్వర్గీయ ఇందిరా గాంధీ ఆ సాంకేతిక పరిజ్ఞానం మన దేశంలోనూ రూపొందాలనే ఆకాంక్షతో క్షిపణుల రూప కల్పనకు నాంది పల్కారు. అప్పటి నుంచి మన శాస్త్రవేత్తలు అహో రాత్రులు శ్రమించి ఐదు రకాల క్షిపణులు తయారు చేశారు. వాటిలో పృథ్వీ, 2 వేల 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛిన్నం చేయగల 'అగ్ని' ప్రధానమైనవి. నాగ్, త్రిశూల్, ఆకాశ్ ఇతర క్షిపణిలు. ఈ ఐదింటినీ శాస్త్రవేత్తలు దిగ్విజయంగా ప్రయోగించారు. పృథ్వీ, అగ్ని ప్రయోగ స్థాయి నుంచి ఉత్పత్తి స్థాయికి చేరి, సైన్యం చేతికి అందితే అంతర్జాతీయంగా భారతదేశం అత్యంత బలోపేత శక్తిగా పరిగణన అవుతుంది. ఇరుగు పొరుగున వున్న పాకిస్థాన్ వంటి శత్రుదేశాలు మన వైపు కన్నెత్తి చూడడానికి జంకుతాయి. ఏ దేశమైనా ఆర్థికంగా ఎదగాలంటే రక్షణ రంగంలో శక్తివంతంగా వుండాలి. ఈ పృథ్వీ అటువంటి శక్తిని అందించే అపురూప అస్త్రం. ఈ అభివృద్ధి చూడలేకనే అమెరికా వంటి కుళ్లు బోతు దేశాలు రష్యా నుంచి రాకెట్ పరిజ్ఞానం దిగుమతి కాకుండా అడ్డుపడుతున్నాయి. ఎన్ని ఆటంకాలెదురైనా, ఎవరి నుంచి సహాయం అందకున్నా శాస్త్ర సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించి పెట్టగల నిపుణులు మనకు వున్నారు. అది భరత మాత పుణ్య ఫలం; మనందరికీ గర్వకారణం!

జమీన్‌రైతు

12.2.1943
6 పేజీలు 0-1-0

50 ఏళ్ళ క్రితం ఈ వారం

గాంధీజీ ఉపవాసము

జైలులో వున్న గాంధీ మహాత్ముడు 10.2.42 తేది నుండి మూడు వారాల పాటు నిరశన వ్రతాన్ని సాగిస్తారని, ఈ ఉపవాస దినాల్లో నిమ్మరసంతో కలిపిన నీళ్లు మాత్రం స్వీకరిస్తారని, మరణాంతం వరకు నిరశన వ్రతం సాగించే ఉద్దేశం గాంధీజీకి లేదని ఈ విషయాలు మహాత్ముడే రాజప్రతినిధికి ఉత్తరం ద్వారా తెలిపినాడని ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

ఇంకా ఆ ప్రకటనలో ఏ షరత్తులు లేకుండా తన్ను వదిలిపెడితే ఆయన నిరశన వ్రతం మానతనని, ఆ పని చేయడానికి ప్రభుత్వం ఒప్పుకోదని, నిరశన వ్రతం నిర్బంధంలో వుండగా సాగిస్తే ఆ బాధ్యతంతా గాంధీ గారిదేనని, అట్టి సందర్భంలో గాంధీజీ తన స్వంత వైద్యులను ప్రభుత్వ అనుమతి మీద రప్పించుకొన వచ్చునని, ఆప్త మిత్రులను గూడ చూడవచ్చునని కూడ ఆ ప్రకటనలో నున్నది.

గాంధీ గారికిని, రాజప్రతినిధికిని గత 2 మాసాలుగా రాజకీయ వ్యవహారాలను గూర్చి నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రకటింప బడినవి. వాటి పర్యవసానమే ఈ ఉపవాసానికి కారణమైనట్లు ఆ పత్రాల వల్ల తెలుస్తున్నది. గాంధీగారు 10 తేదిన ఉపవాసం ప్రారంభించినట్లు గూడ వార్తలు వచ్చినవి.

నెల్లూరు అరెస్టులు - శిక్షలు

అల్లూరు పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు కొడవగల్లు శేషాచలం శెట్టి గారిని నెల్లూరు ట్రంకు రోడ్డులో నిషేధ కరపత్రములను పంచినారని 9.2.43 తేది సా. 5.20 గంటలకు అరెస్టు చేసిరి. 10 తేది సా. బేడీలతో మైపాడు మకాంకు డిప్టీ కలెక్టరు వద్దకు తీసుక పోయి పోలీసు వారు పెట్టగా రిమాండు యిచ్చిరి.

కృష్ణస్వామి నారాయణ రావు గారు 17.11.42 తేది సా. పొట్లపూడి గ్రామంలో ఆక్షేపణకర ఉపన్యాసం యిచ్చినందుకు డిఫెన్సు రూల్సు క్రింద కేసు విచారణ జరిగి నెల్లూరు స్పెషల్ మేజిస్ట్రేటు గారిచే 6 తేది 1 సం. కఠిన శిక్ష విధింపబడి 7 తేది బళ్లారి జైలుకు తీసుకొనిపోబడిరి.

రంగాప్రభృతుల జైలు మార్పు

వేలూరు జైలులో డిటెన్యూలుగా వున్న ఆచార్య రంగా, ముత్తులింగ తేవార్, అన్నె అంజయ్య, లింగరాజు, మొసలికంటి తిరుమల రావు, కున్నం సుందరరాజయ్యంగార్, మద్దూరు అన్నపూర్ణయ్య, అల్లూరు సత్య నారాయణ రాజు, ఎ.ఆర్. చిత్ర గారలను మధ్య పరగణాలలోని సీమా జైలుకు [illegible] మార్చినట్లు తెలుస్తున్నది.

నెల్లూరు ముచ్చట్లు

వెంకటగిరి మహారాజా కుమార్ గారి తనయుడు [illegible] పుత్రునికిన్ని 25 తేది వివాహం జరిగినది. [illegible] క్రింద 3 లక్షలు ముట్టచెప్పినారని వార్త.

* * *

[illegible] పాత జైలులయుండే వృద్ధి దశయ్య భార్య చనిపోయిన తర్వాత ఆమె సుగుణ సంపత్తి పరిమళిస్తున్నది. ఉదారచరితలగు దొడ్ల రుక్మిణమ్మ, అత్తిపల్లి సీతమ్మ (పట్టయ్య భార్య) వంటి ఉత్తమ సతీమ తల్లులచే శోభితమైన మన మండల మహిళోద్యానము. ఈ పారిజాతపు మొక్కను గోల్పోవడం దురదృష్టము.

* * *

15 వందల మంది వైద్య విద్యార్థులను ప్రసవించి, ఆంధ్రదేశానికి ప్రసాదించిన ఆంధ్రాయుర్వేద పరిషత్తు మహాసభ యొక్క బంధువర్గమంతా నెల్లూరులో సమావేశమౌతారని, పరిషత్తు క్రింద నెల్లూరులో ఆంధ్ర ఆయుర్వేద కళాశాల, దానికి అనుబంధంగా ఆసుపత్రి, ఓషధోద్యానం స్థాపిస్తారని, అందుకు నానా వైద్య పెద్దలు వస్తారని శ్రీనివాసాచార్యులు గారి ఆరోగ్య భవనం అంటున్నది.

* * *

గాంధీ గారి ఉపవాసం సందర్భంగా నెల్లూరులో యీ దినం హర్తాళ్ చేసిరి.

తరువా 8 పేజీలో

పొరుగు దేశాలలో మైనారిటీల స్థితి చూస్తే ఇక్కడిట్లా ప్రవర్తించరు!

జమీన్‌రైతులో అయోధ్య పరిణామాల పై జనవాణి శీర్షిక చదువుతుంటే మన పాఠకులు ఇతర దేశాలలో మైనారిటీలకు లభించే ఆదరణ, మనం చూపే గౌరవాలకు తేడా తెలియక అట్లా ఆలోచిస్తున్నారేమో నన్పిస్తుంది. అరబ్‌లో అన్ని ఆసియా దేశాల నుంచి వచ్చిన డాక్టర్లున్నారు. వారిని కదిలించి చూస్తే వారి వారి దేశాలలో మైనారిటీల స్థితి అర్థమౌతుంది. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో అక్కడి హిందువులను ఊచకోత కోశారు; ఇప్పుడు కూడా ఏదో ఒక నెపంతో హిందువుల ఆస్తులు తగుల బెట్టడం అక్కడ అనవాయితీ అట. పాకిస్థాన్‌లో హిందువులను కాఫర్లుగా పరిగణిస్తారట. ప్రతి విషయంలోనూ హిందువులను కించ పరుస్తారు. అక్కడి మైనారిటీల దయనీయ స్థితి వింటే హృదయం భారంతో కుమిలి పోతుంది. అందువల్లనే ఆయా దేశాలలోని మైనారిటీలు తమ డబ్బును ఇప్పుడు లండన్ బ్యాంకులలో దాచుకుంటున్నారు; ఇండియాలో ఆస్తులు కొంటున్నారు. ఎప్పటికైనా తమకు ఆ దేశాలలో భద్రత లేదని భావం. ఎప్పుడేమి జరుగుతుందోనన్న భయం వారిలో కన్పిస్తున్నాయి.

కాని మన దేశంలో మైనారిటీలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తున్నది; వారికి ప్రత్యేక హక్కులు, ప్రత్యేక చట్టాలు రూపొందించి గౌరవిస్తున్నది. గ్రామస్థాయి నుంచి రాష్ట్రపతి వరకు రాజకీయ పదవులు; గుమాస్తా నుంచి సుప్రీం కోర్టు న్యాయమూర్తుల వరకు ఉద్యోగాలు, మైనారిటీలు పొందగల్గుతున్నారు. వారికి ఇంతగా విలువ ఇస్తున్నప్పుడు వారు భారతదేశానికి ఎంత గౌరవం ఇవ్వాలి? జాతీయ గీతం నిషేధించే కేరళ స్కూళ్లు, జాతీయ పతాకం తగులబెట్టే కాశ్మీర్ తీవ్రవాదులు ఈ విషయం ఆలోచిస్తున్నారా? అయోధ్య పరిణామాల

తరువా 11 పేజీలో

జనవాణి

మనం వెళ్తున్నది పాత రాతి యుగం వైపా?

శాస్త్ర సాంకేతిక రంగాల్లో అనూహ్య విప్లవం వల్ల అంతరిక్షంలో కూడా అణువణువు శోధించేస్తున్నామని మనం గర్వపడేవారిని. కాని ఇటీవల దేశంలో ఒక దాని తరువాత ఒకటిగా జరుగుతున్న సంఘటనలు చూస్తే మనం పాత రాతి యుగానికి పోతున్నామా అనిపిస్తుంది. లౌకికం పేరిట జరిగే ఈ మారణహోమం ఏమిటి? ఏ మత సిద్ధాంతం మనిషి ప్రాణాన్ని కోరుతుంది? ఏ మతం పోయిన మనిషి ప్రాణాలు తిరిగి తెస్తుంది? కనీసం ఒకరితో ఇల్లాలి ఏ కుటుంబానికైనా మతం కడుపు నింపగలదా చెప్పండి? దేశంలో వ్యవసాయ యోగ్యం కాని బీడు భూములు, మూత పడే స్థితి లో వున్న పరిశ్రమలు చాలా వున్నాయి. మన శ్రమను వాటికి మళ్లించి దేశ సుసంపన్నానికి చేయూతగా నిలుద్దాం. పాత కట్టడాలను కూల్చి పాతరాతియుగం వైపు మరలి పోవడాన్ని మాన్పుకుందాం.

— మిన్ని ప్రసాద్

ముటుమూరి

నాయకుల పేచీలే ప్రజల ప్రాణాలు తీశాయి!

(గత వారం తరువాయి)

ప్రభుత్వమనేది ఒకటి వుంది అది నిర్వర్తించాల్సిన కర్తవ్యాన్ని కనీస స్థాయిలోనైనా నెరవేర్చి వుంటే బొంబాయిలో 1500 మంది ప్రాణాలు పోయి వుండేవి కావు. స్వాతంత్ర్యానంతరం ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తన కర్తవ్య నిర్వహణలో ఇంత దారుణంగా విఫలమై వుండదు. అంతటి వైఫల్యం తర్వాత కూడా అధికారంలో కొనసాగి వుండదు.

ఏ చిన్న అవకాశం దొరికినా పెద్ద ఎత్తున మత కలహాలు ప్రేరేపించడానికి శివసేన సిద్ధంగానే వుంటుందని గూఢచారి వర్గాలు తమకు ముందుగా సమాచార

సేకరణ చేస్తున్నా, కాలనీలకు కాలనీలే తగలబడి పోతున్నా, పరిస్థితి అదుపు చేయడానికి సైన్యాన్ని అనుమతించలేదు. ఆ మహా నాయకుడి దృష్టిలో భారతీయ సైనికులు శరద్ పవార్ అనుచరులుగా కన్పించారట. ఎన్నో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మేధావులు ముఖ్యమంత్రిని కలిసి ఈ విధ్వంసం ఆపమని అభ్యర్థించారు. కాని అతనిలో చలనం రాలేదు. 11 తేది ఉదయం నాని పాల్కీవాలా, టాటా వంటి వారు నేరుగా ప్రధానికి విజ్ఞప్తి చేశారు - ఈ ఘోరం ఆపమని; ఆయన నుంచి ఉలుకు పలుకు లేదు. 13 తేది సినిమా నటులు, ప్రముఖులందరూ కలిసి ప్రధానిని స్వయంగా కలిసి

పాలించమని; ప్రజలలో వ్యతిరేకత పెచ్చుపెరుగుతున్న విషయం గమనించి ఆయన ఆ ప్రశ్న రోజే 'సామ్నా' పత్రికలో తన శివ సైనికులకు - ధర్మయుద్ధం లక్ష్యం నెరవేరింది, గట్టి గుణపాఠం నేర్పాము కాబట్టి ఇక అల్లర్లు మరలండి - అనిపిలుపునిచ్చాడు కాని, దాన్నెవరూ పట్టించు కోలేదు. అప్పటికే

సణుగుడు

డోలేంద్ర

పరిస్థితి అదుపు తప్పింది. హంతకులు నిర్భయంగా కొనసాగాయి. ప్రభుత్వం వాటిని ఆపే ప్రయత్నమే చేయలేదు. శరద్ పవార్ కూడా ఏమీ చేయలేక పోయారు. సైన్యం రక్షణలో ఆస్పత్రుల్లో చేరిన వారిని పరామర్శిస్తూ కాలం గడిపారు. ముఖ్యమంత్రి అది కూడా చేయలేదు. కల్లోలం జరిగిన ఒక్క ప్రాంతం కూడా సందర్శించలేదు. పై పెచ్చు 13 తేది మంత్రి వర్గ సమావేశం జరిపి, ఆటలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహం పై చర్చించారాయన. ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని ఇంత కంటె దారుణంగా అవమానించడం ఎవరి తరమూ కాదు.

లేక పోయిందాయనకు; కనీసం బాధితులను కూడా పలుకరించలేదు. అంతకంటె విచారకరమైన విషయం ప్రత్యక్షంగా వీధుల్లో తిరిగి ముస్లింలను తన స్వంత చేతితో చంపానన్న ఆరోపణతో పాటు, రెండు సార్లు అల్లర్లలో పాల్గొనటప్పుడు రెడ్ హ్యాండెడ్ గా సైన్యానికి చిక్కి, ముఖ్యమంత్రి జోక్యంతో విడుదలైన శివసేన కసాయి నాయకుడు, ఎమ్మెల్యే మధుకర్ సర్పోట్దర్‌తో రహస్య సమావేశం జరిపాడు ప్రధాని. రాజకీయ నాయకుల పట్లనే ప్రజల్లో జుగుప్స కల్గే విధంగా ప్రవర్తించారు.

15 తేది రాత్రి నుంచి శివసేన విశృంఖలత్వం మరీ పెరిగి పోయింది. రోజుకు వందల శవాలు నేల రాలాయి.

లక్షల ఆశాలు కల్గిన బొంబాయి నగరంలో 14 లక్షల మంది ముస్లింలున్నారని అంచనా. వీరిలో 90 శాతం నిరుపేదలు; చిన్న చిన్న వృత్తులు, ఉద్యోగాల పై ఆధారపడిన వారు. వారు నడిపే అరాని రెస్టారెంట్లు, బేకరీలు, చెప్పులంగళ్లు, కిళ్లీ బంకులు సర్వం తగులబడిపోయాయి. దాదాపు లక్ష మంది ముస్లింలు ప్రాణ భయంతో బొంబాయి నగరం వదలి పారిపోయారు. కొన్ని వేల మంది ఇళ్లు ఖాళీ చేసి సహాయ కేంద్రాలలో చేరారు. ఈ సహాయ కేంద్రాల పై కూడా శివసేన దాడులు చేసింది.

15 తేది రాత్రి నుంచి శివసేన మత పైశాచికత్వానికి స్థల దురాక్రమణ దారుల అభయహస్తాలు తోడైనాయి.

లక్ష మంది ముస్లింలు ప్రాణాలరచేత పట్టుకొని బొంబాయి వదలి పారిపోయారు. వేలాది ముస్లింలను ఉద్యోగాల నుంచి బలవంతంగా తొలగింపజేశారు!

బొంబాయి తగులబడుతుంటే ముఖ్యమంత్రి ఆటల అభివృద్ధి పై సమావేశాలు జరిపాడు; ప్రధాని శివసేన నరహంతకులతో రహస్య సంభాషణలాడి వెళ్లారు!

మందించాయని హోం మంత్రి అంగీకరించారు. కాని, దాని పై తగిన జాగ్రత్తలు తీసుకునే ప్రయత్నమేది ఆయన చేయలేదు. కనీసం అది చెలరేగిన తర్వాత కూడా అణచి వేసేందుకు ఏ చర్యా చేపట్టలేదు. జనవరి 6; తేది తొలి శవం నేల రాలింది; 8 తేదికి చావుల సంఖ్య వంద దాటింది. ప్రధాని కోరిక పై ఆ రోజు

ప్రాధేయపడ్డారు. సంక్రాంతి పర్వదినం పూటల్లో వున్న రాను బొంబాయిక రాలేనని చెప్పారాయన. విసిగి పోయిన ఈ మేధావులంతా నరహంతకుడైన బాలథాక్రేను కలిసి మొరపెట్టుకున్నారు - రక్తదాహం ఇంతటితో నైనా

15 తేది ప్రధాన మంత్రి బొంబాయి వచ్చారు. కాని అల్లర్లు జరిగిన ప్రాంతాలను సందర్శించే ధైర్యం

శివసేన నాయకులు ప్రతి పరిశ్రమ యజమాని దగ్గరకూ వెళ్లి ముస్లిం ఉద్యోగులను తొలగించకుంటే ఫ్యాక్టరీలను తగుల బెడ్తామని బెదిరించారు. ముస్లింలుండే కాలనీలకు వెళ్లి హెచ్చరికలు చేశారు. కోటి 20

మురికి వాడలను ఖాళీ చేయించడానికి కిరాయి రౌడీల సహకారంతో కొందరు సముల ఇళ్లను తగులబెట్టించారు. ఈ ఘోర కృత్యంలో ముస్లింలు, హిందువులు కూడా నాశనమై పోయారు. ఈ నిరుపేదలు తమ ఇళ్లను ఆపహరించిన మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తే పోలీసులు వారి పైనే కాల్పులు జరిపారన్నది ఒక ఆరోపణ. అది నిజమని పలు సంఘటనలు రుజువు

తన పోలీసులు తను చెప్పిన మాట వినలేదు; సైన్యానికి అప్ప చెబితే శరద్ పవార్‌కు పేరు వస్తుందని భయపడ్డారు!

శరద్ పవార్ బొంబాయి వచ్చారు. అప్పటికి ముఖ్యమంత్రి సుధాకర్ రావు నాయక్ చేతులెత్తేసి వుండినాడు. ఒకరిద్దరు అధికారులకు తప్ప ఆయన తన మంత్రులకు కూడా కన్పించడం మానివేశాడు. శరద్ పవార్ వచ్చీరాగానే రాష్ట్ర ప్రభుత్వంతో ప్రమేయం లేకుండా తన స్వంత కుంపటి వెలిగించారు. ముఖ్యమంత్రికి ఇది నచ్చలేదు. కాని

సైన్యం పట్టుకున్న నరహంతకులను ముఖ్యమంత్రి విడిపించాడు; శరద్ పవార్ నిస్సహాయుడై మౌనం దాల్చాడు!

చేశాయి.

బొంబాయి నగరంలోని 30 వేల పోలీసు సిబ్బందిలో అత్యధిక భాగం శివసేన కసాయి మూకకు చేదోడు వాదోడుగా నిల్చి హత్యాకాండలో పాలు పంచుకున్నారని ప్రభుత్వ వర్గాలే అంగీకరిస్తున్నాయి. వైర్‌లెస్ సెల్లలో

కొనవ 11 పేజీలో

స్టోన్‌హౌస్‌పేట ట్రాఫిక్ సమస్య తగ్గించే అవకాశం చేజార్చ వద్దు!

మునిసిపాలిటీ నిర్లక్ష్యం వల్ల స్టోన్‌హౌస్ పేట ట్రాఫిక్ రద్దీకి కొంత ఉపశమనం కల్గించే అవకాశం చేజారి పోతున్నది. స్టోన్‌హౌస్‌పేటలో ట్రాఫిక్ ఎంత సమస్యో అందరికీ తెలుసు. రద్దీ సమయాలలో సైకిల్‌లో వెళ్లాలన్నా ప్రాణం విసిగి పోతుందక్కడ. కార్లు, లారీలు, బస్సుల సంగతి చెప్పనే అవసరం లేదు. వ్యాపారానికి కేంద్ర స్థానం కాబట్టి ఈ సమస్య తప్పదు. ఎవరెంత ప్రయత్నం చేసినా పరిష్కరించ లేకపోతున్న పరిస్థితి అది. మొత్తం ట్రాఫిక్ ఒకే రోడ్డులో పోవలసి రావడం వల్లనే ఇంత సమస్య. ఈ పరిస్థితుల్లో ఒక సమాంతర రోడ్డు ఏర్పర్చే అవకాశం లభిస్తే - దాన్ని వదిలి పెట్టవచ్చా? కాని మునిసిపల్ అధికారులు చూస్తూ చూస్తూ చేతులారా వదిలేస్తున్నారు.

స్టోన్‌హౌస్‌పేట రోడ్డుకు సమాంతరంగా, దక్షిణం వైపు ఒక కాలువ వుంది. పిచ్చియ్యరి అధికారులు ఇటీవల దాని పై స్లాబ్ వేశారు. పర్సపల్లి కాలువ నుంచి ఆర్ ఎస్ ఆర్ హై స్కూలు సమీపం వరకు అదొక రోడ్డు మాదిరి ఏర్పాటైంది. కొంచెం

అభివృద్ధి చేసి, ఈ కాలువ నర్సపల్లి కాలువలో కలిసే దగ్గర చిన్న ర్యాంపు ఏర్పాటు చేస్తే కార్లు, రిక్షాలు వంటివి సునాయాసంగా వెళ్లే వీలు కల్గుతుంది. ఆ ఏర్పాటు చేయగల్గితే తేలిక పాటి వాహనాలన్నింటికీ వన్ వే ట్రాఫిక్ నిబంధన పాటించవచ్చు. స్టోన్‌హౌస్‌పేట రోడ్డుకు దక్షిణంగా వెళ్లే ప్రతి అడ్డరోడ్డుకూ దీనితో సంబంధం వుంది. అందువల్ల వన్‌వే వల్ల ఎవరికీ ఏ

సింహపురి

ఇబ్బందీ రాదు. ట్రాఫిక్ సమస్య కొంతలో కొంత పరిష్కారమౌతుంది.

కాని మునిసిపల్ అధికారులు ఈ సౌకర్యం గుర్తించక పోవడం వల్ల అంత మంచి రోడ్డు దురాక్రమణల పాలై పోయింది. రోజుల వారీ సందు నుంచి ఈ కాలువ [illegible] అంగళ్లు, ఇళ్లు వెలుస్తున్నాయి. ఎవరు పిలుస్తారో కాని, అటు మునిసిపాలిటీ కాని వారిని అభ్యంతర పెట్టడం లేదు.

[illegible] గారు ఒక సారి

పరిస్థితి చూసి, ఆక్రమణలు తొలగించి, దాన్ని రోడ్డుగా అభివృద్ధి చేస్తే స్టోన్‌హౌస్‌పేట వాసులు ధన్యవాదాలు తెల్పుతారు.

రాజశేఖర్ జన్మదినోత్సవ సభ రసాభాస

5 వ తేది కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన సినీ నటుడు రాజశేఖర్ జన్మదినోత్సవ సభ శృతి మించిన అభిమానుల, ప్రేక్షకుల అల్లరితో రసాభాస అయ్యింది. ఎమ్పీ కుమారి కె. పద్మశ్రీ, ఎమ్మెల్యే శ్రీ కె.కె. రెడ్డి తో పాటు రాజశేఖర్ ప్రసంగానికి కూడా వీరు అడ్డు తగిలారు. వెకిలి మాటలు, అల్లరి కేకలు, హద్దు మీరిన దురభిమానంతో మెడలో మాలలు వేసి గుంజటం వంటి వెర్రి చేష్టల వల్ల పట్టుమని పది నిముషాల్లోనే సభ ముగిసి పోయింది. ఈ గొడవతో రాజశేఖర్ సతీమణి నటి జీవిత కూడా మాట్లాడలేదు. అధ్యక్షుడు పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యం లో పోలీసులు వలయంగా నిలబడి రాజశేఖర్ - జీవిత దంపతులను వెలుపలికి తీసుకొచ్చి కారు

కొనవ 10 పేజీలో

జిల్లా వార్తలు

రైలు కట్టు హద్దుగా కావలి స్టేషన్ను విభజించండి!

కావలి పట్టణంలో వెంగళరావు నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన బూ కింగ్ కౌంటర్ ఫ్లైన్ ఎస్.పి. కృష్ణ ప్రసాద్ 5 తేదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఎమ్మెల్యే కలికి యానాది రెడ్డి మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి చెందిన దృష్ట్యా మరో స్టేషన్ అవశ్యకత ఎంతైనా వుంది. కాని ప్రజలు స్టేషన్ల పరిధులు సులభంగా తెలుసుకొనేందుకు వీలుగా రైల్వే లైన్ పడమర వైపు మొత్తాన్ని బూ జోన్గా తూర్పు భాగాన్ని ఫస్ట్ జోన్గా చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. పోలీసులు - ప్రజలు వేరు కాదన్న భావనతో పోలీసులు పని చేసి ప్రజాభిమానాన్ని పొందాలని ఎస్.పి. కృష్ణ ప్రసాద్ కోరారు. జవహర్ భారతి కళాశాల డైరెక్టర్ దొడ్ల కొండల రామిరెడ్డి, ప్రిన్సిపల్ నత్తి శేషప్ప కార్యక్రమంలో ప్రసంగించారు. డి.ఎస్.పి. మాణిక్యాల రావు సభను స్వాగతించగా సి.ఐ. ఇబ్రహీం వందన సమర్పణ చేశారు.

ఎర్రబస్సుల్లో తరలుతున్న ఎర్రచందనం

ఇటీవల రాపూరులో ఎర్రచందనం అక్రమ రవాణా దారుల పై దాడులు ఎక్కువయ్యే సరికి కొత్త కొత్త మార్గాలు కనిపెడుతున్నారు. గత వారం రోజులుగా ఆర్టీసి బస్సుల్లో మూటే కేసుల్లోను, చేతిసంచుల్లోను తీసుకు వెళ్లడం మొదలెట్టారు. ఈ విషయాన్ని రాపూరు డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ అలీఖాన్ గమనిస్తూ వచ్చారు. 1 తేదీ రాపూరు నుండి వెళుతున్న బస్సును అనుమానంతో ఆపి ఆకస్మాత్తుగా తనిఖీ చేయగా 10 వేల రూపాయలకు పైగా విలువ చేసే ఎర్రచందనం ముక్కలు దొరికాయి. వీటిని దొంగ రవాణా చేస్తున్న ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకొన్నారు. కొత్త రేంజర్ వచ్చాక దాడులు అధికమయ్యాయి. అదే ధోరణి కొనసాగిస్తే దొంగ రవాణాకు బ్రేకు పడక తప్పదు.

కలిచేడు పాఠశాల వార్షికోత్సవం

సైదాపురం మండలం మైకా కార్మిక సంక్షేమ సన్నత పాఠశాల వార్షికోత్సవం 1 తేదీ ఘనంగా జరిగింది. వెల్ఫేర్ కమీషనర్ శ్రీ వి.ఎస్. రావు అధ్యక్షతన జరిగిన సభలో గూడూరు డిప్యూటీ డి.ఇ.ఓ. ఆర్. వెంగళరావు ప్రసంగిస్తూ ఈ సంవత్సరం మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు కలిచేడు స్కూలును సెంటర్ మంజూరు చేసినట్లు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు వెల్ఫేర్ అధికారాను, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.ఎ. సుల్తాన్ బహుమతులందజేశారు. ప్రధానో పాధ్యాయులు ఎస్. మస్తాన్ సాహెబ్, విద్యార్థి నాయకురాలు డి. ప్రతిమ కూడా సభలో మాట్లాడారు. సభానంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకొన్నాయి.

కలిచేడులో రిపబ్లిక్ దినోత్సవం

సైదాపురం మండలం కలిచేడు మైకా కార్మిక సంక్షేమ సంస్థ సన్నత పాఠశాలలో 44 వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయుడు శ్రీ షేక్. మస్తాన్ సాహెబ్ జాతీయ పతాకా విష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ జాతి సమగ్రతను నొక్కి చెప్పారు. బాలబాలికలు ఈ సందర్భంగా నెహ్రూ, గాంధీ, ఇందిరా గాంధీ వేషాలలో చూడ ముచ్చటగా కన్పించారు. చివరగా ముగ్గుల పోటీతో పాటు క్రీడలలో గెలుపొందిన బాలలకు బహుమతులంద జేశారు.

గూడూరు నెల్‌క్యాస్ట్ కార్మిక క్షేమం

గూడూరు జోన్లో పలు పారిశ్రామిక సంస్థలున్నా కార్మికుల శ్రేయస్సుతో పాటు వివిధ సౌకర్యాలు కల్పించడంలో నెల్ క్యాస్ట్ ఫ్యాక్టరీ ముందుందని చెప్పవచ్చు. లాభాల దిశగా సాగుతున్న ఈ సంస్థ ప్రతి సంవత్సరం కార్మికుల సంక్షేమం కోసం అనేక ప్రోత్సాహకాలను ప్రకటిస్తుంది. ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం నాడు సంస్థ 8 వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరిపింది. అశోక్ లైలాండ్ ఎన్నూరు శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జోసఫ్ ముఖ్య అతిథిగా వేడుకల్లో పాల్గొని 20 లక్షల వ్యయంతో నిర్మించిన క్యాంటిన్, కోఆపరేటివ్ స్టోర్లను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కార్మిక శ్రేయస్సుకు పాటు పడుతున్న సంస్థ ఉద్యోగులు తమ వంతు సహాయ సహకారాలు అందివ్వాలన్నారు. నెల్‌క్యాస్ట్ ఛైర్మన్ శ్రీ ఎ.వి. రమణి, సభకు అధ్యక్షత వహించడంతో పాటు వివిధ పోటీల్లో గెలుపొందిన కార్మికులకు బహుమతులందజేశారు. ఎం.డి. శ్రీ రాధాకృష్ణా రెడ్డి, టి.డి. వై. విద్యాసాగర్, ఎస్.డి. వి. విజయా రెడ్డితో పాటు పై సంకీన కూడా పాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల ఎంపికకు రాత పరీక్ష 21 న

గతవారంలో జరిగిన సివిల్ కానిస్టేబుళ్ల ప్రాథమిక ఎంపికలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాత పరీక్ష ఫిబ్రవరి 21 తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది. ముందుగా ప్రకటించినట్లు 14 తేదీ కాకుండా ఈ మార్పు చేసినట్లు ఎస్.పి. శ్రీ కె. కృష్ణప్రసాద్ చెప్పారు.

బుచ్చిలో కన్స్యూమర్ స్టోర్ ప్రారంభం

బుచ్చిరెడ్డిపాళెంలోని పవ్వేరు బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ స్టోర్సును 8 తేదీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పి. సుందరరామిరెడ్డి (?) రాజా ప్రారంభించారు. పవ్వేరు కో ఆపరేటివ్ రూరల్ ఆధ్వర్యంలో నడుస్తుందీ స్టోర్సు పవ్వేరు బ్యాంక్ గుజరాత్‌లోని ఆనంద్ సహకార బ్యాంక్ మాదిరి అభివృద్ధి చెంద గలదన్న ఆశాభావాన్ని అల్లూరు శాసనసభ్యుడు కె. విష్ణువర్ధన రెడ్డి వ్యక్త పరిచారు. సర్పంచ్ మీనకూరు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒడిదుడుకులు ఎదుర్కొని స్టోర్ అభివృద్ధి పథాన పయనిస్తుందన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ సామంతు సుబ్బారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రాధాకృష్ణా రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ ఓబులు రెడ్డి, బ్యాంక్ అధ్యక్షులు టి.వి. రమణారెడ్డి, కార్యదర్శి డి. రమణయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గూడూరు మెజీషియన్ హ్యాట్రిక్

గత మూడు సంవత్సరాల నుండి జాతీయ స్థాయిలో జరుగుతున్న ఇంద్రజాల ప్రదర్శన పోటీల్లో వరుసగా మూడు సార్లు గూడూరుకు చెందిన మెజీషియన్ ఎస్.ఆర్. కరెంట్ గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. 7 తేదీ విజయవాడలో పీపుల్ మ్యాజిక్ సర్కిల్ నిర్వహించిన 'స్టేజ్ గ్లోబ్' పోటీలో తనదైన బాణీలో అబ్బుర పరిచే విచిత్రాలు చేసి ప్రేక్షకుల హృదయాలు రంజింప చేసి ముచ్చటగా మూడో సారి బహుమతి అందుకొన్నారు. అంతర్జాతీయ రికార్డు స్థాపించేందుకు 'గ్రేట్ ఫైర్ బాక్స్ ఎస్కేప్' అనే వినూత్న ప్రక్రియను నెల్లూరులో తొలిసారిగా ప్రదర్శించను కరెంట్ రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. హర్యానాలో జరుగనున్న 'స్టార్' దూరాల మ్యాజిక్ ఫెస్టివల్లో పాల్గొనేందుకు ఈయనకు ఆహ్వానం అందిందట.

అల్లూరులో విప్ వీరారెడ్డి

అల్లూరులో పుట్టి పెరిగి, తర్వాత మహబూబ్ నగరకు వెళ్లి షాద్‌నగర్ (?) నుండి ఎమ్మెల్యేగా రెండో సారి గెలిచి, ప్రభుత్వ విప్ అయిన కొల్లకుదురు వీరా రెడ్డి చాలా ఏళ్ల తరువాత ఇటీవల చివరి వారం స్వగ్రామ సందర్శనకు వచ్చారు. రెండు రోజుల పాటు వూళ్లోనే వుండి ప్రతి

8 వ పేజీలో

పినాకిని తీరం

నెల్లూరిది తుపాకుల సంస్కృతి కాదు!

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి తండ్రి నెల్లూరును అవమానించారు. రాజా వెళిలి చేసి తేజమునులందగ అన్నట్లు సరి సరి సాము తీపులలో పాయుధంబైన తన సైన్యంతో సింహపురి రాజవీధులలో 'ఫ్లాగ్‌మార్చ్' జరిపి పోయారట. రాజశేఖర్ రెడ్డి గారి రాక సందర్భంగా ఆయనకు రక్షణగానో, లేక తమ బలాన్ని, ప్రతాపాన్ని నెల్లూరీయులకు ప్రదర్శించి పోవడానికో ఆయన వెంటబడి హోరుగా ఒక సేనను జరిపినట్లు నెల్లూరు విన్నారు. ఆయనతోటి ప్రొద్దుటూరు ఎం.ఎల్.ఎ. వరదరాజుల రెడ్డి గారు కూడా విచ్చేశారట. ఇరువురూ కడప జిల్లాలో గాంధీజీని తలపింపజేసే శాంతి అహింసా మూర్తుల క్రింద లెక్క! ఒక్కొక్కరి కీర్తిని వారి వెన్ను పాత్యోదంతాలు ఎన్ని వున్నాయో చెప్పలే మంటారు. అటువంటి చారిత్రక పురుషులు నెల్లూరుకు విచ్చేశారంటే వారి సాహసావేశ విన్యాసం కలుగుతున్నది!

నెల్లూరుది తుపాకులు, నాటు బాంబుల సంస్కృతి కాదు. సభ్యతా సంస్కారాలకు, నాగరికతకు, శాంతి సంయమన సద్గుణాలు పెట్టింది పేరు. అటువంటి నెల్లూరును తుపాకులు - బాంబులు - మరొక్క సంస్కృతి తప్ప మరొకటి తెలియని వీరు 'యుద్ధమైన సొంత సైన్యంతో ముట్టడించడం హత్యా రాజకీయాలకు అతీతమైన నెల్లూరును అవమానించడమే అవుతుంది. రాజారెడ్డి గారు అసలు నెల్లూరుకు ఎందుకు వచ్చినట్లు? వచ్చినా తుపాకులు చేబూనిన అనుచరగణంతో రావలసిన అవసరం ఏమిటి? రాజశేఖర రెడ్డి గారి భద్రతకు వచ్చినట్లా? లేక, ఖబడ్దార్ అంటూ నెల్లూరులో ఎవరినైనా బెదిరించి పోవడానికి వచ్చినట్లా? ఏమైనా రాజారెడ్డి గారి అనాగరిక అటువంటి ఆయుధ ఆవేశపూరిత ప్రదర్శన జరిగి!

రాజశేఖర రెడ్డి గారు నెల్లూరుకు వస్తే ఎవరు ఎందుకు ఎదురు తలపెడతారు? ఎవరికి మాత్రం ఏమి అవసరముంది? అది నెల్లూరు జిల్లా కాంగ్రెస్ జనార్ధన రెడ్డి వర్గీయులైనప్పటికీ ఏమైనా చేయవచ్చునని అనుమానమా? అటువంటి అభిప్రాయం ఆయనకు గాని, ఆయన అనుయాయులకు, అభిమానులకు గాని కలిగి వుంటే పొరపాటే. సహనశీలురు జనార్దన్ రెడ్డికి రాజకీయంగా తన ప్రత్యర్థులను ఎదుర్కొనడం, ఏ విధంగా నైనా తాను విజయుడ్ని కావడం కోవడం తెలుసు గాని, నెల్లూరుకు వచ్చిన తన ప్రతిరేకులు పై దౌర్జన్యం జరిపించినట్లు వినలేదు, కనలేదు. తన ప్రతిరేకి నాయకులు తన ఎదుట లేకుండా నెల్లూరుకు రావడం ఆయనకు ఇష్టం లేకపోవచ్చు. తనకు పార్టీపైనే, తన మాట పెంచి వారిని రానివ్వకుండా చేసిన సందర్భాలు వుండవచ్చు. అంతే గాని వచ్చిన వారిని అల్లరి పెట్టించిన సంఘటన లేదు.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వంలో జనార్దన రెడ్డి వ్యవసాయ మంత్రిగా వున్న సమయంలో చెన్నారెడ్డి వ్యతిరేక ప్రచారానికి డాక్టరు రాజశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లాలో పర్యటించడం జరిగింది. అప్పుడు జనార్దన రెడ్డి అమెరికాలో వున్నారు. నెల్లూరులోని ఆయన అనుయాయులకు రాజశేఖర్ రెడ్డి సభలలో పాల్గొనడమా లేదా అనే ధర్మ సందేహం కలిగినట్లుంది. జనార్దన రెడ్డి - రాజశేఖర రెడ్డి ఇద్దరూ కాంగ్రెస్ వాదులే. ఇద్దరూ చెన్నారెడ్డి వ్యతిరేకులే. అందువల్ల ఆయన అనుయాయులకు ఆయన కార్యక్రమాల్లో పాల్గొనక పోవడమా లేదా అనే సందేహం వచ్చి వుండ కూడదు. అమెరికాకు ఫోన్ చేస్తే జనార్దన రెడ్డి ముందు వద్దన్నారని, తర్వాత పాల్గొనమని చెప్పారని తెలిసింది. అప్పుడు మాదాల

కరవ 7 పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విశాలాక్షుడు

జియ్యర్ స్వామి

శ్రీ త్రిదండి శ్రీ మన్నా రాయణ జియ్యర్ స్వామి 9 తేది రాత్రి నెల్లూరు వచ్చారు. పలు కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం 10 తేది రాత్రి విజయవాడ వెళ్లారు.

వైఎస్ సభలు బాగా జరిగాయి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నెల్లూరు పర్యటన అర్భాటంగా, ఆట్టహాసంగా వుండింది. ఆయన నెల్లూరు వచ్చిందేమో ఢిల్లీలో ప్రెసిడెంట్ వేముకోవడానికి. కాని వీరాభిమానులు వూరికే వుంటుస్తారా? క్షణం విరామం లేకుండా కార్యక్రమాలు పెట్టారు.

మొదట సవాలుపేటలో ఒక అభిమాని ఇంట తేనీటి విందు; తర్వాత వర్తక సెంటర్‌లో లంకా రామశివా రెడ్డి సభ - సభ కలకల లాడింది. మాటే మాట నినాదాలు మార్మోగాయి. కారెక్కి మ: విఆర్‌సి సెంటర్‌లో మరొక చిన్న సభ - పేలవంగా వుండింది; తర్వాత ఇందిరా భవన్ సందర్శన. అక్కడి నుంచి అంతా కోటం రెడ్డి విజయకుమార్ రెడ్డి సోదరుల అర్భాటమే. కీలు గుర్రాలు, తప్పెట్లు, డ్యాన్సులతో; దీపాలు, కార్లు, అకోల కాన్వాయ్‌తో ఊరేగింపుగా కదలి. గంట సేపు నెల్లూరు రోడ్లను దద్దరిల్ల జేసి, రాత్రి 7 గంటలకు విద్యోదయకాలేజి ఆవరణలో చేరారు. బిల్ల మాతతో వెపులు చిల్లులు పిద్దాయి. జనం కూడా ఏమి చెప్తారో వినడానికి బాగా వచ్చారు. కాని జనం ఆశించినట్లు ఆయనెవర్నీ తిట్టలేదు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలబడతానని, ప్రజా సేవ చేయడానికి పదవులేవీ అవసరం లేదని, తాను పోరాడేది పదవుల కోసం కాదని చెప్పారు రాజశేఖర రెడ్డి గారు.

సభలో మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ డి ఎల్ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు. కోటంరెడ్డి సోదరులు, పొటుకూరు ఆదిమూర్తి మాత్రం తమ నోటి దురద తీరేటట్లు పంచాంగం చదివారు.

మునిసిపాలిటీ రిజర్వేషన్ వదంతి

నెల్లూరు మునిసిపాలిటీని రిజర్వు చేస్తారనే వదంతి విస్తారంగా ప్రచారంలోకి వచ్చింది. ఇది ఎవరి సృష్టో తెలియదు. నిప్పులేనిదే పొగరాదంటారు; అందువల్ల తెర వెనుక రిజర్వేషన్ ప్రయత్నం జరుగుతున్నట్లే భావిస్తున్నారు. అసలా ప్రాతిపదికను బట్టి నిబంధనల ప్రకారం వ్యవహరిస్తే నెల్లూరు రిజర్వు అయ్యే అవకాశం తక్కువ. రొటేషన్ పద్ధతి అనుసరించినా ఇది వరకు ఒకసారి రిజర్వు అయిన మునిసిపాలిటీ కాబట్టి, నెల్లూరు మినహాయింపే ఇవ్వాలి. ఆ రాజకీయ ప్రయత్నమేంటారా - దానికి ఏ నిబంధనలు, పద్ధతులు అవసరం లేదు. కాని అంత పట్టుబట్టి రిజర్వు చేయించ వలసిన అవసరం ఎవరికుంది? ఏమో- నెల్లూరు జిల్లా రాజకీయాలు అంతు బట్టడం లేదు. అయినా ముఖ్యమంత్రి ఈ ప్రయత్నాలను హర్షించి, ఆమోదిస్తా రంటారా? వేచి చూద్దాం!

రంగడి గరుడోత్సవం

శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి గారి విరాళంతో, పది లక్షల ఖర్చుతో పునర్నిర్మితమైన రంగడి బంగారు గరుడ వాహనం సంప్రోక్షణ, తొలి ఉత్సవం 8 తేది జరిగాయి. గుడి ఆవరణంలోని ఆచార్య సన్నిధి నూతన విమాన గోపురం సంప్రోక్షణ కూడా అదే రోజు జరిగింది. రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ సత్తిరాజా, ఆయన సతీమణి, తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివాఫీసరు శ్రీ బి. వెంక ట్రామయ్య, శ్రీ మాగుంట సుబ్బ రామిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ జి.కె.రెడ్డి, శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉత్సవం బ్రహ్మాండంగా జరిగింది.

తెలుగు యువతకు కొత్త అధ్యక్షుడు

జిల్లా తెలుగు యువత అధ్యక్షుడుగా శ్రీ బి. రమేష్ రెడ్డి శిష్య ప్రథముడు శ్రీ పి.బి. రంగరాజన్ నియమితులయ్యారు. ఈ రాజకీయ ప్రమోషన్‌కు "అర్హత"గా కాబోలు, విజిలెన్స్ శాఖ ఆయన పై కిరోసిన్ బ్లాక్ మార్కెటింగ్ కేసు పెట్టింది. అరెస్టు కాకుండా యాంటిసిపేటరీ బెయిలు, పదవి నియామక పత్రం ఒకేసారి స్వీకరించారు.

రాజకీయమా, ఏమి నీ మహిమా?

ఏఆర్ కాలేజి రాజీనామా?

లా కాలేజిలో లక్షల స్వాహా పై జమీన్‌రైతులో వచ్చిన వార్తను తట్టుకోలేక కమిటీ కోశాధికారి పదవికి శ్రీ తూపిలి సుందర రామిరెడ్డి రాజీనామా చేశారని తెలుస్తోంది! ఈ వార్త వెలువడగానే జమీన్‌రైతు పై పరువు నష్టం దావా వేయాలని మేలగులాలు పద్దారట. కాని అందులోని ఆర్భాందులు బాగా ఎరిగిన కార్యదర్శి గారు ససేమిరా ఒప్పుకున్నట్లు లేదు. పాప కృత్యాలతో తనకే నిమిత్తం లేక పోయినా, పాప ఫలం మాత్రం నిందల రూపంలో పైన బడడంతో సుందర రామిరెడ్డి గారు రాజీనామా ఇచ్చి, ప్రక్షాళన చేసుకున్నట్లుంది! కాని అసలు మూల విరాట్టులు మాత్రం దొంగకు తేలు కుట్టినట్లు గమ్ముగ నుండి పోయారు; కరువు దించుకుంటే కాళ్ల మీద గదా పడేది?

మాడరన్ స్టోర్స్

ట్రంకురోడ్డు వస్త్ర వ్యాపారంలో అత్యంత పురాతనమైన జంగిడి మాడరన్ స్టోర్స్‌ను, ప్రక్కనే వున్న వేణుగోపాల స్వామి దేవాలయ స్థలంలో కొత్త భవనం కట్టి తరలించారు. ఎమ్పీ శ్రీ మాగుంట సుబ్బరామి రెడ్డి 5 తేది

కొంత 7 పేజీలో

పినికాని తీరం

5 పేజీ కారక

[illegible] రాజశేఖర రెడ్డి [illegible] జరిగింది.

ఆ సందర్భంలో జనార్ధన రెడ్డి [illegible] జరిగింది. తాను [illegible] మంత్రి పదవిలో [illegible] రాజశేఖర రెడ్డి [illegible] అనుయాయులు [illegible] ముఖ్యమంత్రి [illegible] మంత్రి పదవిలో వుండి [illegible] వ్యతిరేకంగా [illegible] వ్యవహరించడం [illegible] రాజశేఖర రెడ్డి [illegible] రాజశేఖర రెడ్డి మీద వ్యతిరేకతతో [illegible] సమావేశం [illegible] నాయకుల మీద జనార్ధన రెడ్డి [illegible] వుంటేది [illegible] వ్యతిరేకంగా వ్యవహరించే [illegible] చెప్పలేరు. కాని పార్టీకి [illegible] వుండకూడదని అతని అభిమతం. [illegible] మార్పు లేదు. కాంగ్రెస్‌వారులు [illegible] అనగలరా?

రాజశేఖర రెడ్డి గారితో వచ్చిన [illegible] తెలుగు దేశం ప్రభుత్వం మీద, ఎన్.టి. రామారావు మీద ఎత్తిన [illegible] పోరాటం సలిపినట్లే తర్వాత వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు డాక్టర్ చెన్నారెడ్డి, జనార్ధన రెడ్డి గారల మీద కూడా యుద్ధం ప్రకటించారు. ప్రదేశ్ కాంగ్రెస్ [illegible] వ్యక్తి, వ్యక్తిగత [illegible] సంస్థకు [illegible] చేయడం [illegible] కాంగ్రెస్ నాయకులను అప్రతిష్ట పాల్జేస్తే సంస్థనే అప్రతిష్ట పాల్జేయడమని, తద్వారా కాంగ్రెస్ ప్రతి పక్షాలకు [illegible] రాజశేఖర రెడ్డి గారు ఏనాడు [illegible] ఆనాడు ఆయన అభివృద్ధికి మార్గం సుగమమౌతుంది.

రాజశేఖర రెడ్డి గారు స్థానిక రాజకీయాలను గాని, నాయకులను గాని విమర్శించకుండా చాలా హుందాగా వుపన్యసించారని వినడం సంతోషం. ముగ్గురి పేర్లను పేర్కొని వారికి సర్వకాల సర్వావస్థలలో తన సంపూర్ణ మద్దతు వుండగలదని వీపు తట్టి హామీ ఇచ్చారట. నెల్లూరులో ఆయన కార్యక్రమాన్ని యేర్పాటు చేసిన వ్యక్తులు ఆ ముగ్గురే. ముఖ్య కాంగ్రెస్ నాయకుడనే వారెవ్వరూ ఆ సభ దరిదాపులకు కూడా పోయినట్లు లేదు. అటువంటప్పుడు ఆయన తన ముగ్గురు అనుచరుల[illegible] చెప్పడం సహజమేకదా!

రాజారెడ్డి గారు ఇందిరా భవన్‌లో ఆఫీసు తలుపులు తీసుకొని పోయి, ఆయుధ ధారులైన తన అనుయాయుల తోటి ఆసీనులయ్యారట. ఇందిరా భవన్ ఈనాటి వరకు తుపాకి ఎటువంటిదో ఎరుగదు; అటువంటిది రాజారెడ్డి గారి తుపాకులతో అది అపవిత్రమై పోయింది. సంప్రోక్షణ ద్వారానైనా ఆ అపవిత్రతను క్షాళనం చేయడం బాగుంటుంది. రాజశేఖర రెడ్డి సభకు ఇందిరా భవన్ అడిగితే నిరాకరించారని విమర్శ ఒకటి వచ్చింది. రాజశేఖర రెడ్డి సభకే అయితే భవనాన్ని తప్పక ఇచ్చి వుండ వలసింది కాని అటువంటి తుపాకుల మూకకు అందులో స్థానం వుండడం వాంఛనీయం కాదు.

యేమైనా రాజారెడ్డి లాటి పెద్దల కొక మనవి; తుపాకుల, బాంబుల సంస్కృతిని మీ రాజ్యానికే పరిమితం చేసుకోండి; దయచేసి నెల్లూరుకి మాత్రం దిగుమతి చేయకండి!

[illegible]

భయం

మొదటి పేజీ తరువాయి

తీవ్రమైన రోగిని జైలు [illegible] ప్రతి రోజూ [illegible] క్రాంతి రణదేవ్ విషయంలో ప్రభుత్వం [illegible] అయితే ఇప్పుడైనా [illegible] అతనికి [illegible] జైలులో [illegible] బయట [illegible] తరపున [illegible] వాళ్లెవరున్నారు? [illegible] వారు ఎవరున్నారు? అసలు రణదేవ్‌కి [illegible] మొదట మొదట [illegible] జైలు [illegible] బయటకు రానివ్వకుండా [illegible] రణదేవ్. ప్రభుత్వం అతను విడుదల చేస్తే [illegible] భయంతోనే [illegible] పార్టీ [illegible] పోలీసుల వాదన.

[illegible] నాయకుల సభపై క్రాంతి రణదేవ్ [illegible] వాటునని [illegible] పెట్టి, చివరకు అతన్ని విశాఖ జైలుకు తరలించడం [illegible] తరలించడంతోనే [illegible] పెట్టారు.

పీసీసీ

మొదటి పేజీ తరువాయి

ప్రదర్శన అందర్నీ ఇరకాటంలో పడేస్తున్నది. నగర కాంగ్రెస్ నాయకులు సుధీర్ కుమార్, ముఖేష్ లపై కేసులను పూర్తిగా ఎత్తివేసినట్లు గతంలో ప్రభుత్వం తరపున విధాన ప్రకటన చేసి మళ్లీ ముఖ్యమంత్రిని ఇబ్బందులకు గురిచేశారు. అలాగే రాష్ట్రంలో పారా [illegible] ఎమ్మెల్యేలు [illegible] సహకారం అందించడం లేదని పేర్కొంటూ [illegible] కార్యదర్శి జనార్ధన్ పూజారికి [illegible] మళ్లీ ఫిర్యాదు చేశారు. దానితో ఎమ్మెల్యేలు కూడా మళ్లీ [illegible] పార్టీ [illegible] ఫిర్యాదు చేయడం [illegible] కాంగ్రెస్ వాదులు భావిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డి [illegible] వారు [illegible] మళ్లీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ [illegible] త్వరలోనే పార్టీ నాయకత్వాన్ని మార్చాలని కొల్ల [illegible] మార్పులన్నీ ప్రతిపాదన పట్ల పార్టీలో కూడా [illegible] అభ్యంతరం వుండక పోవచ్చు. మార్చి నుండి తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ రాష్ట్రవ్యాప్త పర్యటన జరుపుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి కాయ కల్ప చికిత్స జరిగే అవకాశం లేకపోలేదని అంటున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

6 పేజీ తరువాయి

కొత్త షోరూంకు రిబ్బను కత్తిరించారు. ఎమ్మెల్యే శ్రీ జె.కె.రెడ్డి, శ్రీ ఆనం వివేకానంద రెడ్డి, శ్రీ వి. ప్రసన్నరెడ్డి ముఖ్య అతిథులు.

అగ్గి పెట్టంత అంగట్లోనే సగం నెల్లూరుకు సరిపడా వ్యాపారం చేయగల్గిన సమర్థులు ఆ సోదరులు - విశాలమైన షోరూంతో వారి వ్యాపారం మరింత లాభదాయకంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాము.

✡✡✡✡

శివారెడ్డి పద్యాలు

ఎన్ని మోటారు సైకిళ్లు

మొండమొయ్యి ఎన్ని మోటారు సైకిళ్లు
ఎన్ని బైసికిళ్లు ఎన్ని కార్లు
కాలుష్యమిత రోడ్ల భారీ లైవు అంతకష్టే
పరిసమాప్తి యింక తిరిగి రామా!

ఖరీదై రెండో మోకే
కాయలుంటే కాలు యివ్వకుండి బైక
స్విరికి యింతకు పెంచి
కాకులుపు కాయి యిస్తే కాల్చుకోను!

లే పెడుగుతుంది అవాలి కావాలి
కొన్ని పోతూంది ముక్కలంటి
పోతూవుంది త్వరలో పోతుంది జనాలి
అతి దురాశ చెప్పు దిగిపోతుమిత!

మృత్యుదేవత

పెద్దమొగిన దుంపె మొసపారపెయ్యి
పత్తి పవిల భాకు పేకొకటి
మృత్యుదేవతొచ్చి మింగెల్లో గూర్చుంటె
తిరుగుబడు దాని తీర్పు కింక!

రాజకీయ వేత్త -నేవ గాంధికి?
నీతి కాస్త ఏది ఓ నెహ్రూ యిది?
ఏది యింధిరమ్మ యిజులోయి బాపూజీ
నీది నాది లెక్క లేదిగాదు!

అడమాపి

కూరవార కోపి తూకొంది పెరుగుతుంది
మద్దులొలుకొస్తె మొండిలోచ్చి
అతి మాని పెరుగు అప్పుడు మగమాపి
కంటె నెయ్య బెల్లు నెప్పు మనము!

కోట్లు కోట్లు

కోట్లు కోట్లు దెచ్చి కుమ్మరిచ్చేస్తుంది
ఇండియా దొరతనమ్ము, ఏది బల్ని
ఏని ఏళ్లతోట్ల కాష్మని కాల్చిను
కప్పు కాపి తిను

భారతీయ జనత

భారతీయ జనత పడు పాట్లు కిల్లాట్ల
కులమతాల గోరకు కుమ్ములాట్ల
అప్పుడున్న గాన్ఫ అది కాదు కాలోదు
ఎందుకీ ప్రయాస యిగులాట!

ఇండియా ప్రతిష్ఠ నే మరింపాలంటె
రావలంటె ఆంధ్ర రాష్ట్రం పైకి
కాంగ్రెసు యింకొంతసేపు బెంగాల
నెహ్రూ గాంధీ వచ్చి నిలబడాల!

ఇండియా ప్రతిష్ఠ యిగ్గిరాకి పోతుంది
ముందు ముందు మిన్ను ముట్టుతుంది
పుట్టి పైన బ్రతికి పున్నంత కాలమ్ము
కాంగ్రెసు కాని కాదు గ్యాస !

కులము మతము

పేద పాద కొరకుగా దెబ్బ లాడంది
పట్టుకొంది జట్టు వర్ధనవరు
పెద్దలెవరు గూడ వద్దు పోరాటమ్ము
కులమతాల పేర కుమ్ములాట!

కులమతాల వల్ల కలిగే లాభం కన్న
నష్టమెక్కు వనుట నగ్నసత్యం
విజయం బయటబెరిత విప్లవమొస్తుంది
పాలిటిక్సు కవికి పనికి రాదు!

అక్కడున్న వరకి యీ రాజకీయాలు
కులమతాల పోరుకుమ్ములాట్లు!
అడొకర్లివాక ఆ ప్రశ్నరాబోదు
కొద్ది కైము, వద్దు దద్దిరవు!

జిల్లా వార్తలు

(5 పేజీ తరువాయి)

పరిచయస్తుడి ఇళ్లకు వెళ్లి పలుకరించారు. గ్రామ దేవత పోలేరమ్మకు పొలంగి పేత కూడా వేయించారు. తెలంగాణా వాయకులు కావడం వల్ల ఎప్పుడూ పోలీసు వ్యాన్ ఒకటి వెనుక తిరగడం చూసిన అల్లూరు ప్రజలు జయమ్మ ఆశ్చర్యంగా చూడడం కన్పించింది.

రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

అల్లూరులో 44 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ కూడళ్లలో, ప్రభుత్వ ఆఫీసుల పై జాతీయ జెండా ఎగురవేయడంది. ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పి. గోపాలకృష్ణ మూర్తి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.ఆర్.ఓ. పి. నరసింహ మూర్తి, తహశీల్దార్ తిరు పార్కులో సర్పంచ్ ఎం. అశోక్ కుమార్ రెడ్డి పతాకావిష్కరణ చేసారు. 26 తేది సాయంత్రం అర్.డి.ఆర్. కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేకంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆది మానవుడికి నేటి పితతత్వ భావనలు మనసుల్లో నింపుకొన్న మానవునికి తేడా తెలియజేసి ప్రదర్శించిన రూపకం హైలైట్‌గా నిలిచింది. బి. పనిల, వినూప ప్రదర్శించిన నృత్యం ఆహూతులను ఆకట్టుకొంది. అంతకు ముందు జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె. విజయమ్మ అధ్యక్షత వహించారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంటు ఎ. మస్తాన్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి నరసింహ మూర్తి, అల్లూరు రహీం, ఎ.పి.టి.ఎఫ్. కార్యదర్శి పి. హైరాజ్, ఎ. జోసఫ్, కె. వెంకట ముణి పాల్గొని రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని తెలియజేయడంతో పాటు పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులందజేశారు.

గూడూరు రీడింగు రూముల పనివేళలు మారాయి

గూడూరు టౌన్‌లో మునిసిపల్ రీడింగు రూముల పనివేళలతో పాటు సెలవు దినాలను కూడా మార్చారు. ఇంతకు ముందు టౌన్‌లోని అన్ని గ్రంథాలయాలకు సోమవారం సెలవు దినంగా వుండేది. ప్రస్తుతం ఆ రోజా సెలవును ప్రకారం రీడింగు రూముకు మాత్రమే అనువర్తింప జేశారు. తూర్పు వీధి రీడింగు రూముకు మంగళ వారం, పట్టాభిరామ పురం లో బుధవారం, నరసింహ నగర్ రెడ్డి పార్కులో గురువారం, పి.వి.పి. పార్కులో శుక్రవారం, ఇందిర్నగర్ రీడింగు రూముకు శనివారం, పొట్టి శ్రీ రాములు రీడింగు రూములు ఆదివారాలు పని చేయవు. ఈ ఏర్పాటు వల్ల టౌన్‌లోని ఏదో ఒక రీడింగు రూమును ప్రతి రోజూ ప్రజలు వుపయోగించు కోవచ్చు. వేళల మార్పులు చేసిన వాటిలో తూర్పు వీధి రీడింగు రూమ్ సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు మిగతావి వుదయం 7 నుండి 11 వరకు సాయంత్రం 4 నుండి 7 వరకు పని చేస్తాయని మునిసిపల్ కమీషనర్ శ్రీ కె. వెంకట్రామిరెడ్డి తెలిపారు.

ప్రక్కతోవ పట్టి పోయిన పథకం

దారిద్ర్య రేఖ దిగువ నున్న బడుగు వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సెంట్రల్ లాయింట్ ఫార్మింగ్ సొసైటి పథకం గూడూరు డివిజన్‌లో ప్రక్క త్రోవ పట్టి పోయింది. పథకం క్రింద దక్కిలి మండలం దగ్గవోలు గ్రామంలో మంజూరు చేసిన భూములను లబ్ధిదారులు అమ్ముకొంటే మరి కొన్ని చోట్ల బడా భూస్వాములు వాటిని ఆక్రమించుకొని చడీ చప్పుడు లేకుండా వ్యవసాయం చేసుకొంటున్నారు. ఎస్.జె.ఎఫ్.ఎస్. పథకం ద్వారా 1976 సంవత్సరంలో 162 ఎకరాల 59 సెంట్ల భూమిని, దానిలో 15 బావులు, వాటికి మోటార్లు మంజూరు చేసారు. భూమిని అందుకున్న లబ్ధిదారుల్లో 44 మంది ఎస్.సి, 7 మంది ఎస్.టిలు, 31 మంది బి.సిలు వున్నారు. వీరికి వారి వారి వాటాగా ఒక్కొక్కరికి 2 ఎకరాల 5 సెంట్ల వరకు వచ్చింది. కాని ఇచ్చిన భూమి సాగు చేసుకోను కనీస సౌకర్యాలు లేక పోయే సరికి లబ్ధిదారుల్లో అనక్తి కరువయ్యింది. కొందరు, ఎకరా ఐదు వేల రూపాయల లోపు ఈ భూములను అమ్ముకుంటే, మరి కొంత దురాక్రమణ పాలై పోయింది. అసైన్‌మెంట్ భూమి అమ్మకాలు, కొనుగోళ్లకు అనర్హతం లేక పోయినా కొందరు అధికార్ల వెయూత వల్ల ఈపని, సాఫీగా జరిగి పోతూంది. పట్టాలు మార్చే అధికారం కేవలం సబ్ కలెక్టరుకే వున్నా ఎమ్మార్వోలు కూడా జంకు గొంకు లేకుండా ఇచ్చేస్తున్నారు. దీంతో ఆక్రమణదారులు పని సులభమయ్యేసరికి వారు ఎస్.ఎ.టిలను పశపరుచుకొని తాము సాగు చెస్తున్నట్లు రికార్డుల్లో రాయించుకొని ఏనాటికైనా భూములు శమపిగా చేసుకొంటూ మన్న ధీమాతో వున్నారు. ఇంత జరుగుతున్నా ఎస్.జె.ఎఫ్.ఎస్. కమిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టున్నారు. ఈ భూములు ఎవరెవరికి పట్టాలిచ్చారో మళ్లీ ఒకసారి పరిశీలించాలి. సాగుదారు లెవరో గుర్తించి దురాక్రమణదారులు వాటిని సాగు చేస్తుంటే వారి పై తగిన చర్యలు తీసుకోవాలి. పట్టాదారులే స్వయంగా వ్యవసాయం ప్రారంభించేను ప్రభుత్వ సహాయం కూడా అందిస్తే సమస్య పరిష్కారమవుతుంది.

కావలి జూనియర్ ఛాంబర్ సమావేశం

కావలి జూనియర్ ఛాంబర్ దశమ వార్షికోత్సవ సమావేశం జనవరి 31 తేది శివాలయం లోని కళ్యాణ మండపంలో జరిగింది. ఛాంబర్ మాజీ అధ్యక్షుడు ఎస్.వి.ఎస్. కిషోర్ బాబు సభను అధ్యక్షించి గత సంవత్సర కాలంలో ఛాంబర్ చేసిన పనులను వివరించారు. ముఖ్య అతిథిగా వచ్చేసిన కావలి సబ్ జడ్జి ఎస్. గౌస్ భాషా తన సందేశంలో యువత శక్తి ఆలోచనలు ప్రగతి పథం వైపు పయనిస్తూ సేవా తత్పరత గుణం కలిగి ఉండాలన్నారు. ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావరి కృష్ణారావు జోన్ కౌన్సిలర్ ఎస్.వి.ఎస్. కృష్ణమూర్తి కొత్త కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ పత్రాలు చదివించారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షునిగా పి. రవికుమార్, ఉపాధ్యక్షునిగా ఎస్.వి. దయాకర రెడ్డి, కార్యదర్శిగా ఎ. గురు ప్రసాద్, సహకార్యదర్శిగా పి.ఎల్. కాంతారావు, కోశాధికారిగా ఎం. వెంకట్రాద్రి ఎంపికయ్యారు.

గూడూరులో కెరీర్ గైడెన్స్ సెమినార్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వుపాధి కల్పనావకాశాల గూర్చి తెలుసు కొనేందుకు గూడూరులోని రోటరీ క్లబ్ 14 తేది సెమినార్ నిర్వహిస్తుంది. జిల్లా కలెక్టర్ ఎం. సాంబశివ రావు, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరక్టర్ ఆదిత్యనాథ్ దాస్, గూడూరు సబ్ కలెక్టర్ సునీల్ శర్మ కార్యక్రమంలో పాల్గొని సూచనలు, సలహాలు ఇస్తారట. పుత్సాహ వంతులైన యువతీ యువకులు డి.ఆర్. మహిళా కళాశాల వద్ద ఆదివారం వుదయం పేర్లు నమోదు చేసుకోవాలని క్లబ్ ఛైర్మన్ విద్యాసాగర్ కోరుతున్నారు.

మూర్తి రాజపురంలో మంత్రి

జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన గ్రామంగా పేరు తెచ్చుకొన్న అల్లూరు మండలంలోని మూర్తి రాజపురాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పి. సాంబశివ రాజు 8 తేది సందర్శించారు. అక్షరాస్యత సాధించి నందుకు అప్పటి జిల్లా కలెక్టర్ కె. రాజా మంజూరు చేసి నిని రక్షిత మంచి నీటి పథకాన్ని, రోశ్ గార్ నిధులతో కట్టిన కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభోత్సవం చేసారు. రికార్డు స్థాయిలో పని, పూర్తి చేసిన అధికారులను మంత్రి అభినందించారు. అంతకు ముందు మంత్రి దగదర్తిలోని గిరిజన కాలనీని ప్రారంభించారు. తన నియోజక వర్గంలో వెనుక బడిన మండలాలైన దగదర్తి, బోగోలు అభివృద్ధి కోసం దగదర్తి - దాచర్లపాడు, దగదర్తి - ముంగమూరు కాల్వల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సోమ అన్నారు. కోడు గుంటలో మూడు లక్షల 60 వేల రూపాయల నిర్మించిన పెనుక బడిన తరగతుల కాలనీని కూడా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఎం. సాంబశివ రావు, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ అధ్యక్షుడు రమణయ్య నాయుడు, హౌసింగ్ బోర్డు జిల్లా మేనేజరు శ్రీమతి ఉదయలక్ష్మి, మాజీ మండలాధ్యక్షులు వేముల అదిసేనయ్య, రాధాకృష్ణారెడ్డి అల్లూరు ఎస్సైపి డి.పి. రమణయ్య కూడా పాల్గొన్నారు.

బుచ్చిలో కన్స్యూమర్ స్టోర్స్ ప్రారంభిస్తున్న మంత్రి పి. సాంబశివ రాజు ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, కలెక్టర్ ఎం. సాంబశివరావు

50 ఏళ్ళ క్రితం

3 పేజీ తరువాయి

నరామర్శ: వేపూరు చిన పిచ్చిరెడ్డిగారు గంగపట్నంలో మకుటం లేని చక్రవర్తి కాంగ్రెసుకు అతని కుండే శక్తి అపారం. ఎలక్షన్ వచ్చిందంటే గంగపట్నం ఒట్లు ఒక్కటి గూడా తప్పి పోకుండా కాంగ్రెసు దలితాలో పడి తీరవలసిందే. అతని మాటంటే సుగ్రీవాజ్ఞ. అంటే ఆదాల గోపాలం అతన్ని ప్రేమిస్తుంది. అతను ఆదాల గోపాలాన్ని ప్రేమిస్తాడు. అందు వల్లనే యీ క్షణం వరకు ఏ పోరపొ చ్చులు లేక గ్రామం ఒక త్రాటి మీద నడిచింది. అలాంటి దేశభక్తుడు, పేదల పాలిటి పెన్నిధియగు వేపూరు చినపిచ్చిరెడ్డి గారు రెండు మాసాలుగా అనారోగ్యంతో బాధపడుతూ 5 తేదీ ఉయ్యాలపాలెంలో అసువులు గోల్పోయి వారని తెలుపుటకు చింతిల్లు చున్నాము. వీరు నమక కాంగ్రెసువాదాను పారం కారాగార శిక్ష గూడ అనుభవించిన నిజాయితీ దేశ భక్తుడు.

పంచాంగము

ఫిబ్రవరి తిథులు

మాఘ బహుళ

తే 13 శని	సప్తమి	ప.గ. 3.05 వ
తే 14 ఆది	అష్టమి	ప.గ. 1.05 వ
తే 15 సోమ	నవమి	ప.గ. 12.48 వ
తే 16 మంగళ	దశమి	ప.గ. 12.21 వ
తే 17 బుధ	ఏకాదశి	ప.గ. 12.29 వ
తే 18 గురు	ద్వాదశి	ప.గ. 12.53 వ
తే 19 శుక్ర	త్రయోదశి	ప.గ. 2.05 వ

స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం.ఎ

రాజేంద్రప్రసాద్ చిత్రానికి బడ్జెట్ కోటి రూపాయలా?

జి

'కన్నయ్యా-కిట్టయ్య' గా రాజేంద్ర ప్రసాద్ ద్విపాత్రాభినయం నిర్వహిస్తున్న చిత్రానికి బడ్జెట్ కోటి రూపాయలు దాటుతుందట! రాజేంద్ర ప్రసాద్ చిత్రానికి ఇంత బడ్జెట్ అయితే తెలుగు చిత్ర పరిశ్రమ ఏ దిశగా పయనిస్తుందో ఎవరూ చెప్పలేరు. మాజీ పార్లమెంట్ సభ్యుడు గంగుల ప్రతాప రెడ్డి సోదరుడు గంగుల ప్రభాకర రెడ్డి సమర్పించే ఈ చిత్రానికి గంగుల ఇందిర నిర్మాత. ప్రారంభోత్సవం నాడు రాష్ట్ర హోమ్ శాఖామాత్యులు ఎం.వి. మైసూరా రెడ్డి, ముఖ్యమంత్రిగారి కుమారుడు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి పంయుక్తంగా క్లాప్ ఇచ్చారు. రోడ్లు భవనాల మంత్రి కె.ఇ. దివాకర్ రెడ్డి, గంగుల ప్రభాకర రెడ్డి కలిసి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఎలాగో వీలు చేసుకొని ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి ఈ చిత్రం షూటింగ్ స్పాట్‌కు వెళ్లి దర్శకుడు రేలంగి నరసింహారావు, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రంలో శోభన, ఆమని, తులసి నాయికలు. ఇతర పాత్రలు కోట శ్రీనివాస రావు, బ్రహ్మానందం, బాబ్లపల్లి బాబూమోహన్, వై. విజయ, అన్నపూర్ణ నిర్వహిస్తున్నారు. పాటలు: వెన్నెల కంటి, గురుచరణ్ విశ్వనాథ శాస్త్రి.

మద్రాసు సినిమా వార్తలు

శోభన మీద డిస్కోశాంతి విసురు

డిస్కోశాంతి పేరు వినిపించంటే ఎవరో ఒక నాయిక దుమ్మెత్తి పోయకుండా వుండలేదు. ఇటీవల నటి శోభన మీద తన అక్కసును వెళ్ళ గ్రక్కుతూంది. ఈ శోభనకు ఏం పోయే కాలం వచ్చిందండి చక్కగా ఉంటుంది. బాగా యాక్ట్ చేయగలదు. అంతగా కక్కుర్తి పడక పోతే ఏం? నేను నటిగా వెలుగొందాలని ఈ సినిమా రంగంలో ప్రవేశించి, కాలం కలిసి రాక సెక్సీ డాన్సర్‌నయ్యాను. ఎన్నో చిత్రాలలో హీరోయిన్‌గా నటించిన ఈ శోభన విప్పురవ్వ చిత్రంలో నేనే. సిల్క్‌స్మితతో చేయాల్సిన సెక్స్ డాన్స్‌కు ఎలా ఒప్పుకుందో! కొద్ది రోజుల పోతే హీరోయిన్ లందరూ అర్ధ నగ్నంగా నృత్యాలు చేయడానికి సై అంటారేమో! అప్పుడు మా లాంటి డాన్సర్లకు హీరోయిన్ పాత్రలు లభించినా ఆశ్చర్య పోనక్కరలేదు! అంది డిస్కోశాంతి. ఈమే కాదు, కొందరు హాస్య నటులు కూడా హీరోలే కావాలి చెస్తూంటే, మా గతి ఏం కాను? అని వాపోతున్నారు.

మణిరత్నం మేథస్సు

మన దర్శక నిర్మాతలు వైవిధ్య కథలు దొరకడం లేదండీ అని వాపోతుంటే దర్శకుడు మణిరత్నం సంచలనం కల్గించిన సంఘటనలతో చక్కని ఇతివృత్తాలను రూపొందిస్తున్నారు. పేర్ మాత్యుడను ఒక్క అప్పు ఆడిన పాపమే మెహతా స్ఫూర్తితో తిరుడా... తిరుడా అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంటే దొంగ... దొంగ అని అర్థం. ఇతని చిత్రాన్ని తెలుగులో ఎవరూ పునర్నిర్మించలేదు. అందుకే డబ్బింగ్ హక్కుల కోసం చాలా మంది పోటీలు పడుతున్నారు.



మేజర్ చంద్రకాంత్‌లో సారా నిషేధం

ఇప్పుడు తయారవుతున్న కొన్ని చిత్రాలలో సారా నిషేధం పై ఏదో ఒక ప్రబోధాత్మక గీతమో, ఉపదేశమో ఉంటోంది. అందువల్ల మహిళా ప్రేక్షకులు విశేషంగా ఆకర్షింపబడతారని దర్శక నిర్మాతల నమ్మకం. ఎన్టీఆర్‌తో మోహన్‌బాబు నిర్మిస్తున్న మేజర్ చంద్రకాంత్ చిత్రంలోనూ అలాంటి ఉపదేశం వుంది.

జడ్జిని అవమానించే సీన్లపై నిర్మాతకు సమన్లు

పోలీసు వ్యవస్థను, న్యాయ మూర్తిని కించపరిచే సన్నివేశాలున్నందువల్ల 'మురుదై' అనే తమిళ చిత్రాన్ని నిషేధించాలని లక్ష్మీ నరసింహం అనే లాయరు వేసిన కేసు పై మద్రాసు సిటీ సివిల్ కోర్టు జడ్జి ఫిబ్రవరి 15 న కోర్టుకు హాజరు కావలసిందిగా డైరక్టర్ అబవానన్‌కు నోటీసు పంపారు. ఈయన దర్శకత్వం వహించిన కొన్ని తమిళ చిత్రాలు తెలుగులో డబ్ చేయబడ్డాయి కూడా. తాజా చిత్రం మురుదై లో ఒక జడ్జి అన్యాయంగా తీర్పు ఇవ్వడమే కాకుండా కళ్లకు నల్ల గుడ్డతో గంతలు కట్టుకుని ఒక సెక్సీ నటితో కలసి గంతులేస్తారు. ఇదే కాక ఆ చిత్రంలో ఓ మంత్రిని, ఓ పోలీసు అధికారిని ఎంతో హాస్యాస్పద కల్గించే రీతిలో చిత్రీకరించారట. ఇక మంత్రి పర్వమన్నా, పోలీసు వ్యవస్థ అన్నా, న్యాయస్థానమన్నా ప్రజలకు ఏం గౌరవం ఉంటుంది? అని వేయబడిన కేసు పై డైరక్టర్ అబవానన్ ప్రాతికేయులలో మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని సెన్సార్ బోర్డు ఆమోదించింది. కథాపరంగా అకస్మాత్తుగా మంత్రియైన ఓ సామాన్యుడు న్యాయమూర్తిని, పోలీసు ఆఫీసరును తన స్వప్రయోజనం కోసం ఎలా ఉపయోగించుకున్నది చిత్రంలో చూపాలి. ఇలా అధికార దుర్వినియోగం జరుగుతున్న సంఘటనలను మనం తరచు దిన పత్రికలలో చూస్తూనే ఉన్నాం. వాటిని ఈ చిత్రంలో ప్రతిబింబించాం. అంతే. సెన్సార్ అమోద ముద్ర పడిన ఈ చిత్రంలో ఒక్క అంగుళం కట్ చేయడానికైనా నేను సమ్మతించను. హై కోర్టు, సుప్రీమ్ కోర్టుకు వెళ్లడానికైనా సిద్ధమే అన్నారు అబవానన్ ఆవేశంతో. ఇదివే స్వతంత్ర పరిణ రీతిలో చిత్రీకరించి వున్న సంఘటనలను ఏ జడ్జి అయినా ఎలా అనుమతిస్తారో నన్న ఆలోచన ఆ దర్శకునికి కల్గలేదు. ఇదే తెలుగు చిత్రమైతే ఇలాంటి అభ్యంతర కరమైన దృశ్యాలను మన రాష్ట్రంలో ఎవరైనా పట్టించు కుంటారా?

రోజా సోదరుడు నిర్మించే చిత్రం

నటి రోజా సోదరుడు వై. కుమార స్వామి రెడ్డి రాదాపు నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించే 'సమరం' చిత్రంలో సుమన్ నాయకుడిగా నటి ...

కొరవ 10 పేజీలో

సమకాలీన రాజకీయదురంతాలే కథా వస్తువు!

రాజధాని: రంజుగా వుంది!

సమకాలీన రాజకీయ పరిస్థితుల పై కోడి రామకృష్ణ చిత్ర తరపరాధనమే 'రాజధాని' — ప్రజాస్వామ్యమనే ముసుగులో పాలకులకు నేడు వెన్నుదన్నుగా విలుస్తూ పెరిగి పోతున్న రౌడీ వ్యవస్థను భూస్థాపితం చేయవలసిన అవసరాన్ని చిత్రంలో నొక్కి చెప్పారు దర్శకుడు. రాష్ట్రంలో దావానలంలా వ్యాపించి వున్న సారా వ్యతిరేక ఉద్యమంతో పాటు, వివాదా స్పదమైన ప్రైవేటు ఇంజనీరింగ్ మెడికల్ కాలేజిల వరకు పలు సమస్యలు ప్రముఖంగా చర్చించినా స్పష్టమైన పరిష్కారాన్ని మాత్రం చూపలేక పోయారు. గాలివాటంగా తెర వాన ఎక్కి పత్రికా ప్రపంచాన్ని, విద్యార్థులను ఆసోషియేగా వాడుకొనే రాజకీయ నాయకులను తూర్పారపట్టారు. హీరో ప్లాష్ బ్యాక్ సీన్లకు చాలా వరకు కత్తెర వేసి చేసినా ఈ పెర్లంటి హాటలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అర్ధం పట్టే పాటలు, పదిలమైన స్ర్కీన్ ప్లే, కొత్త విటుల ప్రతిభాసంత విలువ అర్థవంతం సినిమా గూసెరా వేసింది.

ఈ కథలో ...

పేరు మోసిన రౌడీ ముక్కా (ముక్కామల నరసింగరావు) కార్మిక నాయకుడు గా చెలామణి అవుతుంటారు. ఇతనికి హోం మంత్రి (పత్రికాధిపతి అచ్యుత్ రెడ్డి), పేపర్ ఎడిటర్ హిరాంబరం (బాబూమోహన్) అండగా వుండి లేవాల్సి పనులన్ని



చేయిస్తుంటారు. ముఖ్యమంత్రి లలితా దేవి (శ్రీ విద్య) వీరి చర్యలను గమనించడం తప్ప ఏమీ చేయలేక పోతుంది. పలు విషయాల్లో ముక్కాకు ఎదురు నిలవడం వల్ల ఇన్స్‌పెక్టర్ విజయ్ (వినోద్ కుమార్) తన ఉద్యోగాన్ని కోల్పోయి వుంటాడు. కాలేజీలో తన గ్యాంగ్ విద్యార్థులను ఎదుర్కొన్న విజయ్ తమ్ముడు అరుణ్‌ను తన దారికి తెచ్చుకోవడంలో ముక్కా సఫలీకృతుడవుతాడు. హిరాంబరం పత్రికలో పనిచేసే జర్నలిస్టు భవాని (యమున) విజయ్‌కు జరిగిన అన్యాయాన్ని పత్రికలో ప్రచురించే పరిక చిరైత్రపోతారు ముక్కా. దానికి తోడు రాష్ట్రంలో దావానలంలా వ్యాపించి వున్న సారా వ్యతిరేక ఉద్యమానికి ముఖ్యమంత్రి లలితాదేవి మద్దతిచ్చి, నిషేధించాలన్న ప్రతిపాదన క్యాబినెట్‌లో పెట్టినపుడు సారా కాంట్రాక్టర్ల హోం మంత్రి, ఎక్సైజ్ మంత్రి, ముక్కా ఆలోచనలో పడతారు. దాన్ని నిరు గార్చడం ప్రయత్నించి చెప్పి డబ్బులు కూడా తింటారు. ఇంతలో ప్రైవేట్ మెడికల్, ఇంజనీరింగ్ కళాశాల విధాన ప్రకటన జారీ చేసిన సి.ఎం. దానిలో కూడా పలువురు స్వార్థ పరులు కాలేజీలను పొందారని తెలుసుకొని ప్రకటన వెలువడల చేస్తుంది. అది సాకుగా తీసుకొన్న ముక్కా బృందం సారా వ్యతిరేక ఉద్యమాన్ని నీరు గార్చను విద్యార్థుల చేత ప్రైవేట్ ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల వ్యతిరేక ఉద్యమాన్ని లేవదీస్తారు. విధ్వంసానికి

కొరవ 11 పేజీలో

గూడూరు సబార్డినేటు జడ్జి కోర్టులో

E.P. No. 24/90 : O.S. No. 2/84

ఒడూరు వెంకట రామిరెడ్డి - D.H.R

Vs

పెళ్లూరు గంగారామిరెడ్డి - J.D.R

యాలం నోటీసు

పై నంబరు గల E.P. లో DHr. జప్తి కాబడిన షెడ్యూలు పై యాలం షరతులు నిర్ణయించవలెనని కోరుచూ పిటీషను పెట్టి యున్నందున అందుకు మీకు ఏమైనా ఆక్షేపణలున్న పై కోర్టుకు 18.2.93 తేది ఉ. 10.30 నిమిషములకు హాజరై తెలుపుకోవలయును. లేని యెడల మీ పరోక్షమున వంటి తీర్మానించ బడును.

వాకాటి సుబ్బరామిరెడ్డి
DHr అడ్వకేటు

నెల్లూరు సబార్డినేటు జడ్జి గారి కోర్టులో

E. 89 of 93
E.P. 21 ... : O.S. 39 of 38

వెన్నూరు వీర రాఘవ రెడ్డి - పిటీషనరు

Vs

1. పాటూరి లలితమ్మ వగైరా
-రెస్పాండెంట్లు

3 వ రెస్పాండెంటుయగు పెద్దన గారి కుమారుడు పాటూరు నాగేశం అనువారికి

నోటీసు

యుందుకూరు పేట, నెల్లూరు జిల్లా వా నెంబరు పిటీషనరు వీ వగైరాల మీద క్లెయిం పిటీషన్ దాఖలు చేసి యున్నా కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తము 29.4.93 తేది వాయిదా వేసినారు. యుండుసు గురించి మీకు గల ఆక్షేపణలను నాటి దినం ఉదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరయి తెల్పుకోవలయును. లేని యెడల విచ్చు యుక్స్‌పార్టీ చేసి మీ పరోక్షమున విచార్య చేయబడునని యుండు మూలముగా తెలియచేయడమైనది.

నెల్లూరు: 8.2.93 జి. ఆదిశేషారెడ్డి
పిటీషనరు తరపు అడ్వకేటు

సింహపురి

(4 పేజీ తరువాయి)

ఎన్నింటి పోగొట్టుకొంటారు. వివరాల జరిగిన తర్వాత బాలలతో కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మార్వో కూడా ఏమ్మికి పోయారు. మీరా నిర్వహణలో అమరిన రాజకీయం విల్ల ఈ స్థితి పుట్టుకొచ్చినట్లు దిగాలు పడ్డ ముఖాలతో విద్యార్థులు సైతం వచ్చుకొన్నారు!

హద్దు మీరిన గాఢ కేళల మధ్య రాజశేఖర్ మాట్లాడుతూ తన పూర్వీకుల స్వస్థలం నెల్లూరు అయినందు వల్ల తాను నెల్లూరు వాడినని చెప్పుకొన్నారు. సమాజానికి సేవ చేయాలన్న తలంపు తన మదిలో ప్రగాఢంగా మెదలుతున్నందున తన తల్లి పేర ఒక ట్రస్టు ఏర్పాటు చేసి సాంఘిక కార్యక్రమాలు చేపడతానన్నారు. అభిమానులు ఎంత జగం చేస్తున్నా, ఎకిలి వినోదాలు చేస్తున్నా సహనం కోల్పోక పోవడంతో పాటు చిరునవ్వులు చిందిస్తూ మాట్లాడి ముగించారు. వివిధ పోటీల్లో విజేతలైన చిన్న పిల్లలను ముద్దాడి మరీ బహుమతులిచ్చారు. వికలాంగులైన ఒక వయో వృద్ధునితో పాటు ఒక బాలికకు చక్రాల బండ్లని రాజశేఖర్, ఎమ్మెల్యే జె.కె. రెడ్డి అందించారు. పారా కాంట్రాక్టర్ రావుల వెంకయ్యగౌడ్, రాజశేఖర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన రెడ్డి కూడా వేదిక పై ఆసీనులయ్యారు.

సర్వధర్మ సమ్మేళనం

స్వచ్ఛంద సంస్థ ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం 9 తేది, టౌన్ హాల్‌లో సర్వధర్మ సమ్మేళనాన్ని నిర్వహించింది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఈశ్వరీయ సంస్థల ఇన్‌ఛార్జ్ రాజయోగిని బ్రహ్మకుమారి హృదయ పుష్పాదాదాజీ ముఖ్య అతిథిగా పాల్గొని సర్వమత సమానత గూర్చి ఆకట్టుకొనేరీతిలో ప్రసంగించారు. నెల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఓ. ప్రభాకర్, రోటరీ అధ్యక్షుడు సి. మాలకొండయ్య, ఫాదర్ జీవన్నయ్య, ఇబ్రాయిమిఖలాల్, ఇస్లామియా సంస్థ అధ్యక్షుడు మెహరాజ్ ఖాన్, జైనదేవాలయ కమిటీ కోశాధికారి, ఎస్.పి. జైన్ సమావేశంలో ప్రసంగించారు. సభకు ముందు బ్రహ్మకుమారి సంస్థల సభ్యులు టౌన్‌లో శాంతియాత్ర నిర్వహించారు.

నాయుడమ్మ స్మారక వుపన్యాసం

టౌన్‌లోని సొసైటీ ఆఫ్ సైన్స్ ఫర్ ది పీపుల్ సంస్థ ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ వై. నాయుడమ్మ స్మారక వుపన్యాస కార్యక్రమాన్ని 18 తేది సాయంత్రం టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసింది. ప్రజారోగ్య సంఘ సభ్యులు డాక్టర్ డి. స్వామినాథన్ స్మారక వుపన్యాసం ఇస్తే ఈ సభలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. సాంబశివ రావు కూడా పాల్గొంటారు.

అనాథ బాలలకు ఆశ్రయం

సాంఘిక సంక్షేమ శాఖ, ఇండియన్ సొసైటీ సహకారంతో నెల్లూరు టౌన్‌లో అనాథ బాలల సదనాన్ని ప్రారంభిస్తున్నారు. 50 మంది బాలలు వుండే స్థాయిలో అతి త్వరలో ఏర్పాటు చేస్తున్న ఈ సదనంలో 12 ఏళ్ల లోపు తల్లిదండ్రులిద్దరిని కోల్పోయిన అనాథలను చేర్చుకొని వుచిత వసతి సౌకర్యాలు కల్పిస్తారు. జిల్లాకు చెందిన అనాథ బాలలు దరఖాస్తులను సుబేదారుపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకుల వారి కార్యాలయం నుంచి పొంద వచ్చుని కలెక్టర్ తెలుపుతున్నారు.

వికలాంగులకు ఆటల పోటీలు

34 వ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23, 24 తేదీల్లో వికలాంగులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగే ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు వుచిత భోజన వసతి కూడా కల్పిస్తున్నారు. ఆసక్తి గలవారు తమ పేర్లను 20 తేది లోగా సహాయ సంచాలకులు, వికలాంగుల సంక్షేమ శాఖ, డాక్టర్ అంబేద్కర్ సంక్షేమ భవనం, సుబేదార్ పేట, నెల్లూరు అనే చిరునామాకు పంపాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. సాంబశివ రావు కోరుతున్నారు.

డ్రైవర్ల సంఘ సహాయం

వైద్య ఆరోగ్య శాఖలో జీపు డ్రైవరుగా పనిచేస్తూ ఆరోగ్యం బాగోలేక మరణించిన ఎస్. భాస్కర్ కుటుంబానికి ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సహాయం అందించింది. వైద్య సహాయానికి రెండువేలు, శవ పోయిన తరువాత మూడువేల రూపాయలు సహాయం అందించినట్లు సంఘం అధ్యక్షుడు ఎ. అంకేశ్వర్ల రావు తెలిపారు.

నేత్రదానం

నెల్లూరు నేత్రదాన సంస్థ చేస్తున్న ప్రచార కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోంది. దానికి తార్కాణంగా 3 తేది జరిగిన నేత్రదానాన్ని పేర్కొనవచ్చు. టౌన్‌లో నివసిస్తూ మరణించిన అతి సామాన్యుడు జి. వీర రాఘవులు ఆయన మరణానంతరం నేత్ర దాతల సంస్థ సభ్యురాలు లీలా వరలక్ష్మి నేత్రదాన ఆవశ్యకత పై చెప్పిన విషయాలకు స్పందించిన నాయుడు భార్య నవనీతమ్మ తన భర్త రెండు కళ్లను సంస్థకు అప్పగించారు. వాటిని మద్రాసులోని ప్రభుత్వ నేత్ర వైద్యశాలకు అందజేసినట్లు సంస్థ కార్యదర్శి టి. సుకుమార్‌రెడ్డి తెలియజేస్తున్నారు.

హంగు, ఆర్భాటాల మధ్య రవాణా క్రీడోత్సవాలు

ఫిబ్రవరి 5,6,7 తేదుల్లో నెల్లూరు ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో రవాణా శాఖ 5 వ రాష్ట్ర క్రీడోత్సవాలు హంగు ఆర్భాటాల మధ్య ఘనంగా జరిగాయి. జాతీయ స్థాయి క్రీడల మోస్తరుగా స్టేడియం అంతా చదును చేసి క్రీడాకారులకు స్వాగతం చెబుతూ హోర్డింగులు, జెండాలు ఏర్పాటు చేశారు. రాత్రులలో సైతం స్టేడియం తళతళ లాడేందుకు విద్యుత్ దీప అలంకరణలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల కోసం స్టేజిని అందంగా మురిపాలు చేసారు. ఆర్టీసీ బస్సులు, వ్యానులు, జీపుల్లో, రాష్ట్ర వ్యాపితంగా వున్న రవాణా శాఖ ఉద్యోగులు, మంచి మోస్తరులో తరలి వచ్చారు. ఇంత హంగామాతో పోటీలు నిర్వహిస్తున్నా నెల్లూరు టౌన్ పౌరులు మాత్రం వీటి వైపు దృష్టి సారించ పోవడం రవాణా శాఖాధికారులను బాధపెట్టి వుంటుంది. ఖర్చులకు ప్రభుత్వం 75 వేలు మాత్రమే మంజూరు చేసిందట. కొరత ఖర్చు ఉద్యోగుల యూనియన్ భరించిందట. క్రీడాకారులందరికీ రెండు రోజులు పసందైన విందులు ఏర్పాటు చేసి లారీ ఓనర్లు, ప్రైవేటు బస్సుల ఓనర్ల సంఘాలు రవాణా శాఖ పట్ల భయభక్తులతో ప్రవర్తించాయి.

5 తేది వుదయం 9 గంటలకు ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ శ్రీ ఏ. రాములు క్రీడాజ్యోతి అందుకొని లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. 300 మంది స్త్రీ, పురుష క్రీడాకారులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్ పోటీలతో పాటు వాలీబాల్, కబాడి, టేబుల్ టెన్నిస్, బ్యాడ్‌మింటన్, షటిల్ పోటీలు కూడా జరిగాయి.

సాంస్కృతిక కార్యక్రమాల్లో ఏక పాత్రాభినయ పోటీలు జరిగాయి. అథ్లెటిక్స్ విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌ను విజయ జోన్‌కు చెందిన రాజా మహమ్మద్, మహిళల్లో ఐదవ జోన్‌కు చెందిన బి. అనురాధ ముందు నిలిచారు. 7 తేది జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు రవాణా శాఖ మంత్రి అలపాటి ధర్మారావు, పౌర సరఫరాల శాఖ మంత్రి, ఓ. సాంబశివరాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. దేశంలో అధిక జనాభా సమస్య వల్ల క్రీడాభి వృద్ధికి తగినన్ని నిధులు ప్రభుత్వం సమకూర్చలేక పోతున్నట్లు రవాణా మంత్రి అలపాటి ధర్మారావు అన్నారు. 300 మంది వుద్యోగులు ఇలాంటి క్రీడోత్సవాల్లో మూడు రోజుల పాటు పాల్గొన్నప్పుడు రవాణా శాఖలో పని కుంటు పడి పోయే ప్రమాదం వున్నందు వల్ల పోటీ జరిగే రోజులు కుదించారన్నారు. రవాణా శాఖ కమీషనర్ ఏ. రాములు, అసిస్టెంట్ కమీషనర్ వి.నాయుడు, జిల్లా కలెక్టర్ ఎం. సాంబశివ రావు, ఎమ్మార్వో కుమారి కె.పద్మశ్రీ, ప్రభుత్వ విప్ సి.వి. శేషారెడ్డి, ఎస్.ఎఫ్.సి. ఛైర్మన్, ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ సుందర రామిరెడ్డి, గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్, ఎమ్మెల్యే నల్లా ప్రకాశ రావు, జాయింట్ కలెక్టర్ సతీష్ చంద్ర పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలను సమర్థ వంతంగా నిర్వహించడంలో నెల్లూరు ఆర్టీవో నాట్ల శ్రీనివాస్‌తో పాటు నెల్లూరీయులైన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మాల్యాద్రి, ఎన్‌ఫోర్స్‌మెంటు, విజిలెన్స్ కమీషనర్ సుబ్బారావు, రంగారెడ్డి జిల్లా ఆర్టీవో పాతక బాగా శ్రమించారు.

కోటి 50 లక్షలతో కొత్త పథకం

కోటి 50 లక్షల రూపాయల ఖర్చుతో నెల్లూరు టౌన్‌లో డ్రైనేజి, మంచి నీటి సరఫరా మెరుగు పర్చేందుకు ఒక పథకం రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీ ఓ. సాంబశివ రాజు చెప్పారు. 7 తేది బందా వీధిలో పదకొండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మినీ రక్షిత మంచి నీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కొత్త పథకం వల్ల పట్టణ మంచినీటి సమస్య తీరగలదన్ని అంచనాన్ని వ్యక్త పరిచారు. ఆది గాకుండా కండలేరు రిజర్వాయర్ నుంచి టౌన్‌కు నీటి సరఫరా చేసేందుకు ఒక పథకాన్ని జిల్లా సమీక్షా మండలి సమావేశంలో చర్చించి ప్రభుత్వానికి పంపుతామని మంత్రి హామీ ఇచ్చారు. కండలేరు పథకం వల్ల 20 వేల మందికి నీటి సౌకర్యం కల్పతుందని చెబుతూ కట్టిన జనాభా పెరిగి పోయినందున మరి కొన్ని మంచి నీటి పథకాలు ప్రారంభించ వలసిన అవసరాన్ని గుర్తించామన్నారు. ఎమ్మెల్యే శ్రీ జె.కె. రెడ్డి మాట్లాడుతూ ప్రజలు గుక్కె డు నీళ్ళకోసం ఇబ్బంది పడుతుంటే మాటలు జరిగాయి. జంటి పన్నులను ప్రభుత్వం పెంచేయడం అన్యాయమని చెబుతూ వీటిని తగ్గించే విషయంలో మంత్రి ప్రభుత్వంతో చర్చించాలన్నారు. విజయమహల్ గేటు వద్ద బాక్సు డ్రైన్ బ్రిడ్జి నిర్మించేందుకు రైల్వే శాఖకు డిపాజిట్‌గా కట్టవలసిన 30 లక్షల్లో ఇది వరకు మునిసిపాలిటీ పది లక్షలు మాత్రమే చెల్లించి వున్నందున పని ప్రారంభించ లేదని. అందువల్ల శాసనసభ్యుని కోటాగా అభివృద్ధి పనులకు మంజూరైన 50 లక్షల్లో 10 లక్షలు బ్రిడ్జి నిర్మాణానికి కేటాయిస్తానని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మిగిలిన వాటాగా చెల్లించ వలసిన 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనుమతిస్తే తన నియోజక వర్గ నిధుల నుండి మరో 10 లక్షలు కూడా విడుదల చేయను సిద్ధమేనన్నారు. బైపాస్ రోడ్డు, ట్రంకురోడ్డుల అభివృద్ధికి ఎ.ఆర్.ఏ. నిధులు మంజూరైనా అవి అయోమయ స్థితిలో వున్నందున మంత్రి వాటిని పరిశీలించి పెట్టాలన్నారు.

మునిసిపాలిటీకి నిధుల కొరత వున్నా కనీస అవసరాలు తీర్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ కూడా అయిన కలెక్టర్ ఎం. సాంబశివ రావు చెప్పారు. ఎమ్మార్వో కుమారి కె. పద్మశ్రీ, ఎమ్మెల్యేలు సుందర రామిరెడ్డి, నల్లా ప్రకాశరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జడ్జి అవమానం

(9 పేజీ తరువాయి)

పోలీస్ ఆఫీసర్, రఘు కిరాయి హంతకుడు. లక్ష్మి, అన్నపూర్ణ, స్మిత, బిగ్గయ్య, సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు, గిరిబాబు, అచ్యుత్ రెడ్డి ఇతర పాత్రధారులు. మాటలు: కొంపెల్ల విశ్వం, సంగీతం: ఇళయరాజా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఆర్. కె. సెల్వమణి.

నిర్మాతల్లో శ్రద్ధ సన్నగిల్లింది

ఈ మాటను అందరూ ఒప్పుకొని తీరాలి. గతంలో చిత్రం బాగా అడితేనే పంపిణీ దారుల ద్వారా నిర్మాతకు లాభాలొచ్చేవి. ఇప్పుడు పంపిణీదారుల స్థానంలోకి కొనుగోలు దారులు వచ్చాక నిర్మాత ఎంతో కొంత లాభాలతో బయట పడుతున్నారు. అందుకే నిర్మాత ప్రాతకలో ఇన్‌వాల్వ్ అవడం లేదు. కథ మీద దృష్టి కేంద్రీకరించ కుండా పేరు మోసిన తారలతో రిల్లు చుట్టేసి కొనుగోలుదారుల మెడకు తగిలించి, పెట్టుబడి మీద వచ్చిన లాభంతో తాము సేఫ్‌గా ఉంటూ, వెంటనే మరో చిత్రాన్ని ప్రారంభించేస్తున్నారు. ఈ స్థితిలో చక్కని చిత్రాన్ని తీయాలనే తపన ఆతనికి ఎందుకు వుంటుంది? కొనుగోలు

నగారా ... క్రీడోత్సవాలలో క్రీడా జ్యోతి స్వీకరిస్తున్న కమీషనర్ పి. రామిరెడ్డి, నెల్లూరు ఆర్డీవో ఏ. శ్రీనివాస్

జనవాణి

(3 పేజీ తరువాత)

వేల ఏళ్లలో భారతదేశానికి ప్రతిష్ఠ తెచ్చిన భారతీయులు - రిపబ్లిక్ దినోత్సవం రోజు శ్రీనగర్‌లో జాతీయ పతాకం ఎగురవేయలేని స్థితి ఏర్పడ్డం వల్ల ఈ దేశం పరువు అంటే ఏనాడో దిగజారి పోయిందీ ఆలోచిస్తున్నారా?

ముస్లిం దేశాలలో రమజాన్ నెలలో ముస్లింలు ఉపవాసాలు వుంటారు. సూర్యోదయం నుంచి అస్తమయం లోపల ఆహారం పుచ్చుకునే క్రిస్టియన్ కాని, హిందువు కాని, మరొక మతస్తుడు కాని ముస్లింలకు కన్పించేలాగ్గా భోజనం చేసినా, నీరు త్రాగినా కొరడా దెబ్బలే గతి! దీన్ని బట్టి అర్థమయ్యేది ఒక్కటే – మెజారిటీ మతస్తుల సెంటిమెంట్లను గౌరవించాలనేది; మరి మనదేశంలో మెజారిటీలో వున్న హిందువుల మత విశ్వాసాలను గౌరవించే బాధ్యత వారిలో లేదా?

ఇరాన్‌లోని 'మాకు' నగరంలో కరకెలిసా చర్చి అనే కట్టడం ఒకటి వుంది. 600 ఏళ్ల పురాతన చర్చి అది. ఆ ప్రాంతంలో బ్రిడ్జి కట్టడానికి అది అడ్డుగా వుండేసరికి, ప్రభుత్వం దాన్ని తొలగించి, ఆ రాళ్లతోనే యథాతథంగా మరొక చోట నిర్మించింది. ఏ క్రైస్తవుడూ అభ్యంతరం చెప్పలేదు. ఆ ప్రకారం బాబ్రీ మసీదును సైతం మరొక చోటికి తరలించి, పునర్నిర్మించడానికి ముస్లింలు ఎందుకు అంగీకరించ కూడదు? పై పెచ్చు అది వారు నమాజ్ చేసే మసీదు కూడా కాదు! రాముడు హిందువులందరికీ ఆరాధ్య దైవం. అయోధ్య జాతీయ నాయకుడు. రాముడి పుట్టిన వూరిలో రామాలయం అడిగిన హిందువుల కోరికను ముస్లింలు మన్నించి వుంటే ఇంతటి ఘోరాలు జరిగేవా?

-డాక్టర్ దయాకర్, పద్మజ

అరాన్

ట్రాఫిక్ విధానం ప్రశంసనీయం

నెల్లూరు టౌన్‌లో సంవత్సరాల తరబడి అసౌకర్యం కల్గిస్తున్న సమస్యల్లో ట్రాఫిక్ సమస్య ముఖ్యమైనది. నిన్నటి వరకు ఓవర్ టేక్ చేసే వాహనాల మధ్య ప్రాణం పై ఆశవదలి ప్రయాణించ వలసి వచ్చేది. రోడ్డుకు రెండు వైపు డివైడర్లు ఏర్పాటు చేయడం, ట్రంకురోడ్డు మీదుగా ట్రాఫిక్ మళ్లించడమనే ఆలోచన ఎవరిదో గాని బాగా వుంది. ముందు వెనుక ఆలోచించక ధైర్యంగా నిర్ణయం తీసుకున్న వైఖరి ప్రశంసనీయం. ఈ విధమైన పద్ధతిని చిన్నబజారు, స్టోన్‌హౌస్‌పేట, విజయమహల్ రోడ్డు వైపున కూడా అమలు చేయాలి. టౌన్ బస్సులు స్టాపింగుల్లో ఎక్కువ సేపు నిలపకుండా చేయడంతో పాటు ఆర్టీసీ బస్సులు, లారీలను ఆత్మకూరు బస్టాండు మీదుగా కిమ్స్‌గార్డెన్ నుండి రామలింగా పురం వైపుగా మళ్లించి నడిపితే మరికొంత ట్రాఫిక్ సమస్య తీరుతుంది.

— బి. పట్టాభిరామయ్య

నెల్లూరు

ట్రాఫిక్ నిబంధనలు వింత పోకడలు

ఇటీవల నెల్లూరు టౌన్‌లో అమలు పరుస్తున్న 'వన్‌వే' ట్రాఫిక్ నిబంధనలు ప్రజల పాలిట శాపంగా పరిణమించాయి. సింహపురి పట్టణ మందరికి హృదయమైన ట్రంకురోడ్డు మీదుగా గాంధీ విగ్రహం నుండి ఎ.సి. విగ్రహం వరకు బస్సులు, కార్లు, చివరికి లారీలను సైతం అనుమతించడం చూస్తే పిచ్చి కుదిరింది, రోకలి తలకు చుట్టండి అనే సామెత గుర్తుకు వస్తుంది. వ్యాపార కూడలి అయిన జన సందోహంతో కిటకిటలాడే ఈ మార్గాన షాపింగ్‌కు వచ్చేవారు స్కూటర్లు, సైకిళ్లు పెట్టుకోవడానికి స్థలం లేదు. ఇప్పుడీ రోడ్డున ప్రజల నడవడమే కష్టంగా తయారయ్యింది. దీనికి తోడు సండే మార్కెట్ నుండి ఎ.ఆర్. కాలేజి వరకు ఏర్పాటు చేసిన రోడ్డు డివైడర్ల గూర్చి ఏమనాలో అర్థం కావటం లేదు. డివైడర్లు మొదలైన చోటు నుండి ముగిసే చోటు వరకు పాదచారులు రోడ్డును దాటే మార్గం ఎక్కడా లేకపోవటం మరీ శోచనీయం.

- ఎన్. సుబ్రహ్మణ్యం

నెల్లూరు

పన్ను పెంపకం అన్యాయం

పురపాలక, నగర పాలక సంస్థలు సామాన్య ప్రజలకు భారంగా కన్పించినా తమ ఆదాయాలను అధికం చేసుకొని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్గ చేయడం సమర్థనీయమే. కాని పన్ను విధానంలోని మౌలిక సూత్రాలను, మరింపు పద్ధతులలోని నియమ నిబంధనలను తుంగలో తొక్కడమే దారుణం. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా పెంచిన పన్నులకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన ఆందోళనను ప్రభుత్వం గమనించి పన్నుల పెంపకాన్ని అదుపులో వుంచవలసింది. కాని ఈ సంవత్సరం అవుతున్న పన్నులకు 200 శాతం నుండి 900 శాతం వరకు పెంచి మునిసిపాలిటీలు నోటీసులు జారీ చేశాయి. ఇది గాక నీళ్ల పన్ను నెలకు 10 రూపాయల నుంచి ఏకంగా 40 రూపాయలు చేశారు. నెల్లూరు టౌన్‌లోనాలా ప్రాంతాలలో మునిసిపల్ కొళాయిల్లో అసలు నీళ్లే రావు. 60 ఏళ్ల క్రితం వేసిన పైపులను తిరిగి మార్చక పోవడం వల్ల అవి పగిలిపోయి, తుప్పు పట్టి, రోడ్లను మురుగులుగా మార్చడంతో పాటు డ్రైనేజి నీళ్లను తమలో కలుపుకొని ఆరోగ్యం చెడగొడ్తున్నాయి. వాటిని గూర్చి పట్టించుకొన్న పాపాన పోవడంలేదు.

వీటికి తోడు రాష్ట్రంలోని 211 పురపాలక సంఘాల్లో ఇప్పటికే వివిధ రకాల పన్ను బకాయిలు కోట్లలో వున్నాయి. వీటిని వసూలు చేయరు. వినోద పన్ను, అడ్వర్‌టైజ్‌మెంటు పన్నుల విషయాల్లో తాత్సారం చేస్తుంటారు. ఇవన్నీ సక్రమంగా వసూలు చేస్తే అమాయక ప్రజల పై ఈ భారం ఎందుకు పడుతుంది చెప్పండి? ఏది ఏమైనా ఈ పెంచిన పుత్తర్వులు ఉపసంహరించక పోతే ఉద్యమం తప్పదు.

— ఆచార్య పి.సి. రెడ్డి

నెల్లూరు

పినాకినీ తీరం

5 పేజీ తరువాత

కావలిరాం, జె.వి.రెడ్డి ఒత్తిడి తెచ్చిన ఫలితంగా వాపసు తీసుకున్నట్లుంది; ఈ శీర్షిక లోనే జనార్దన రెడ్డి అనుయాయులు ఆ విధంగా ఊటపటాయించడం సరైన నిర్ణయం కాదని వ్యాఖ్యానించడం జరిగింది.

ఆ సందర్భంలో జనార్దన రెడ్డి వైఖరి పట్ల దురభిప్రాయ పడటం జరిగింది. తాను చెన్నారెడ్డి మంత్రి వర్గంలో సభ్యుడుగా వుంటూ, తన జిల్లాలో ఆయన మీద ధ్వజమెత్తడానికి వచ్చిన రాజశేఖర రెడ్డి సభలకు తన అనుయాయులు సహకరిస్తే, వారు వాటిలో పాల్గొంటే తాను చేయించానని ముఖ్యమంత్రి అపోహ పడవచ్చునని, ఒకరి మంత్రి వర్గంలో వుండి వారికి వ్యతిరేకంగా బహిరంగంగా వ్యవహరించడం తన వైఖరికి వ్యతిరేకమని, రాజశేఖర రెడ్డి కార్యక్రమాల్లో పాల్గొనడం, పాల్గొనక పోవడాన్ని జనార్దన రెడ్డి ఆ దృక్పథంతో చూడాలి గాని, రాజశేఖర రెడ్డి మీద వ్యతిరేకతతో కాదని అప్పుడు సమాధానం లభించింది. తాను మంత్రిగా వుండిన నాయకుల మీద జనార్దన రెడ్డికి వ్యతిరేకాభిప్రాయం వుండేది కాదని, వారిని వ్యతిరేకంగా వ్యవహరించే వారు కాదని ఎవ్వరూ చెప్పలేరు. కాని పార్టీకి నష్టదాయకంగా దానిని బలహీన పరచే విధంగా వుండకూడదనేది అతని అభిమతం. మనసులో ఎట్లున్నా బయటకు మాత్రం ఈనాటికీ అతని పద్ధతిలో మార్పు లేదు. కాంగ్రెసువారులు అది తప్పు అనగలరా?

సణుగుడు

(4 పేజీ తరువాత)

సందేశాలను పంపేటప్పుడు కూడా వారు మత పిచ్చి ప్రదర్శించారట. ఆ సంఘటనలను రిపోర్టు చేసి ముఖ్యమంత్రికి విన్నవించినా ఆయన పట్టించుకోలేదు.

ముఖ్యమంత్రి సుధాకర రావు నాయక్ మొదట్లోనే సరిగా సైన్యాన్ని అప్పచెప్పి వుంటే ఇంత ఘోరం జరిగి వుండేది కాదు. కనీసం వెయ్యి మంది ప్రాణాలు నిల్చి వుండేవి. ముస్లింలు సర్వం వదిలి పారి పోవలసిన పరిస్థితి ఏర్పడి వుండేది కాదు. బొంబాయిలో సిటీని ఒక్క రోజులో దారికి తీసుకు రాగలిగినంత సైన్యం సిద్ధంగా వుంది. సాక్షాత్తు రక్షణ మంత్రి సిటీలో మకాం పెట్టి వుంటినారు. అయినా నరమేధం నిరాఘాటంగా కొనసాగిందంటే అందుకు బాధ్యత నిస్సందేహంగా ముఖ్యమంత్రిదే. సైన్యాన్ని వాడి, పరిస్థితి అదుపు చేస్తే ఆ ఘనత రక్షణ మంత్రికి దక్కుతుందని ముఖ్యమంత్రి భయపడ్డాడట. 1500 మంది ప్రాణాలు మట్టిలో కలిసి పోయినా ఫర్వా లేదు కాని, తన ప్రత్యర్థికి పేరు రాకూడదనే నీచత్వం కల్గిన నాయకులు ఇంకా ప్రజల పై అధికారం చలాయించే దౌర్భాగ్య పరిస్థితి నెలకొని వున్నందుకు ప్రతి భారతీయ పౌరుడూ సిగ్గు పడాలి! పోనీ తనంతట తానుగా పరిస్థితి అదుపు తెచ్చే శక్తి వుందా అంటే, అదీ లేదు. మొదట్లోనే శివసేన శాఖ నాయకులను, ఎమ్మెల్యేలను, వారి కిరాయి గూండాలను అరెస్టు చేసి లాకప్‌లో కుక్కి వుంటే పరిస్థితి ఇంతగా విషమించేది కాదు. కానీ అందుకు ప్రభుత్వానికి ధైర్యం లేక పోయింది. బహిరంగంగా నరకండి, పొడవండి అనే రీతిలో వార్తలు వ్రాసి, రెచ్చగొట్టిన 'సామ్నా' పత్రికను సైతం నిషేధించ లేక పోయారు. మహా నేరస్తులను నిరోధించలేక పోయారు.

విధి నిర్వహణలో ఇంత దారుణంగా వైఫల్యం చెందిన మహారాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయక పోవడం ప్రధాని చేసిన మహాపరాధం. కనీసం హోం మంత్రిని కూడా తొలగించ కుండా కాపాడి ఆయన మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనం లిఖించారు. కాంగ్రెస్ పేరు చెబితే బొంబాయి పౌరులు అసహ్యించుకునే పరిస్థితి కల్పించారు. ముఖ్యమంత్రిని తొలగిస్తే శరద్ పవార్ బలపడతాడన్నది పివి భయం. ఈ నాయకుల పేచీలే ఇంత మంది ప్రాణాలను తీశాయి.

ఈ రోజుకీ బొంబాయిలో సాధారణ జీవనం కుదుట పడలేదు. ముస్లింలు తమ ఉద్యోగాలకు హాజరు కాలేక పోతున్నారు; వదలి వచ్చిన ఇళ్లకు వెళ్లలేక పోతున్నారు. పిల్లలను స్కూళ్లకు పంపలేక పోతున్నారు. బజారుకు వెళ్లడానికి కూడా భయపడి పోతున్నారు. దాదాపు అందరు ముస్లింలూ తమ ఇళ్ల ముందు బోర్డులు తొలగించి భయంభయంగా కాలం గడుపుతున్నారు. సంపద కల్గిన వారు మాత్రం శివసేనకు లక్ష నుంచి ఐదు లక్షల వరకు రక్షణ ధనం చెల్లించి ప్రాణాలు కాపాడుకుంటున్నారు.

☆☆☆☆

చిత్రసమీక్ష

(9 పేజీ తరువాత)

పూనుకొంటున్న యువకుడు స్వయంగా తప్పులకు వ్యతిరేకంగా అన్వేషిస్తుంది. సి.ఎం. తమ పథకం బెడిసి కొట్టగా రంగంలోకి వదిలి ముఖ్య శిల్పి విగ్రహం వచ్చి 'అర్జున్' ఉద్యమానికి మద్దతుగా ఆత్మాహుతి అయ్యేలా చేస్తారు. ఆత్మాహుతిలో ముఖ్య హస్తమున్నదన్న ఆధారాన్ని జర్నలిస్టు భవాని కనుక్కొని పత్రికలో ప్రచురించేసరికి ఆమెను పక్కదండిగా స్మగ్లింగ్ కేసులో ఇరికిస్తారు. భవాని నిజాయితీ తెలిసిన సి.ఎం.యే స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆమెను బెయిల్ పై విడుదల చేయిస్తుంది. సమాజంలో నిందను భరించ కుండా ఉండేందుకు విజయ్ ఆమెను పెళ్లి చేసుకొని వెయ్యాలగా నిలుస్తాడు. తమ ప్రతి పథకానికి ఎదురు నిలుస్తున్న విజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయించడంతో పాటు చివరి ప్రయత్నంగా మత కల్లోలాలు సృష్టించి సి.ఎం.ను హతమార్చను పథకం రచిస్తాడు ముఖ్య. విజయ్ ఆ ప్రయత్నాన్ని వమ్ము చేయడంతో పాటు దగాపడ్డ యువతరం నేత భరతం పట్టించి ముఖ్యను తుద ముట్టించడంతో కథ ముగుస్తుంది.

చిత్రంలో సారా వ్యతిరేక ఉద్యమం గూర్చి చర్చించిన దర్శకుడు మహిళలు తిరగబడి మంత్రులను ఎదుర్కోవడం మినహా మరో పరిష్కారం చూపలేక పోయారు. మండల్ కమీషన్ నివేదికకు వ్యతిరేకంగా ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థి గోస్వామి చేసుకొన్న ఆత్మాహుతిని పోలిన సీన్ బాగుంది. ముఖ్యమంత్రి వద్ద సైతం ముఖ్య చొక్కా విప్పడం, రౌడీయిజంతో మాట్లాడడం అతిగా అనిపిస్తుంది. తొలి నుంచి ఎ.ఎస్.పి. (విఖ్యాత అశోక్ కుమార్) ముఖ్య గ్యాంగ్‌కి మద్దతిస్తున్నా, విధాన నిర్ణయాలు తీసుకొనే సమయంలో సైతం సి.ఎం. అతన్ని పక్కన పెట్టుకొని వుండడం ఆ క్యారక్టర్ అసమర్థతను ఎత్తి చూపుతుంది. అదే విధంగా ఎడిటర్‌కు తెలియకుండానే జర్నలిస్టు భవాని పతాక శీర్షికలు రాయడం అసహజంగా వుంది. బాబూమోహన్‌ను బట్టలు లేకుండా చూపించి ప్రేక్షకులు దడుచుకునేలా చేశారు. ఈ చిత్రంలో అతన్ని గోచి పెట్టుకొని వుండేలా చూపారు. సాంకేతిక అంశాల్లోకి వెళితే పోస్నవెత్తుల రామలింగేశ్వర రావు 'భారత్‌బంద్' చిత్రం తరువాత రెండో చిత్రానికి మాటలు రాసినా అవి పవర్‌ఫుల్‌గా వున్నాయి. అదే విధంగా ఆయన రాసిన పాటల్లో 'రక్తపాత రహితమైన రాజధాని'లో, సూర్యుడు జాబిలికి కుంకుమ దిద్దెనులే బాగున్నాయి. విద్యాసాగర్ సంగీతం ఒక మూసలో కొనసాగింది. సాహిత్ [illegible] పరవాలేదు. నటీనటుల్లో ముఖ్యంగా తొలిసారి నటించిన ముక్కామల నరసింగ రావు వైవిధ్యమైన విలన్‌గా పాత్రను ప్రతిభావంతంగా పోషించారు. తెలుగు పరిశ్రమలో విలన్ల కొరతను కొద్దో గొప్పో అతను తీర్చగలడు. అమ్మతోట్ల నటన మామూలుగా వుంది. అశోక్ కుమార్ పరవాలేదు. వినోద్ కుమార్, యమున, శ్రీ విద్య తమ పాత్రలను ప్రతిభావంతంగా పోషించారు.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.